

వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

మంగళవారం 17, ఫిబ్రవరి 2026 | 16 పేజీలు




## వెన్నుపోటు రాజకీయాలపై మంత్రి సీతక్క

# ఫైర్..!

2లో

పార్టీకి నష్టం చేసే చర్యలు సహించబోమని ఘాటు హెచ్చరిక

నల్లెల భరత్‌కు మంచి భవిష్యత్తు : మంత్రి సీతక్క భరోసా..

పార్టీ ప్రయోజనాలే ప్రాధాన్యంగా చంద్రకళకి చైర్ పర్సన్ పీఠం

ములుగు మున్సిపాలిటీ నూతన చైర్‌పర్సన్‌గా ఎన్నికైన చింతనిప్పుల చంద్రకళ బిక్షపతి సన్మాన కార్యక్రమం రాజకీయంగా హాట్‌టాపిక్‌గా మారింది. కార్యక్రమానికి హాజరైన మంత్రి సీతక్క, ఎన్నికల లెక్కింపు తర్వాత నెలకొన్న చర్చలకు చెక్ పెట్టేలా స్పష్టమైన సందేశాలు ఇచ్చారు. కాంగ్రెస్ తరఫున గెలిచిన కౌన్సిలర్లందరినీ శాలువాలతో సత్కరించి అభినందించిన ఆమె.. పార్టీ క్రమశిక్షణ, ఐక్యత, నిబద్ధతలపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు.

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త



## మానుకోట మున్సిపాలిటీ

# కాంగ్రెస్ కైవసం

2లో

- చైర్మన్‌గా గుగులోతు జ్యోతి, వైస్ చైర్మన్‌గా సూర్ణపు సోమయ్య



మహబూబాబాద్ మున్సిపాలిటి ఎన్నికలు ఈ నెల 11న జరుగగా 13న ఫలితాలు వెలువడడంతో ఏ పార్టీకి మ్యాజిక్ ఫిగర్ దక్కకపోవడంతో అన్ని పార్టీలో ఉత్కంఠ నెలకొంది. చైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకోవాలని ఇటు కాంగ్రెస్, అటు బీఆర్ఎస్ పార్టీలు పోటాపోటీగా ప్రయత్నాలు చేయగా చివరకు సోమ వారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చైర్మన్‌గా ఎన్నికల అవడంతో ఉత్కంఠకు తెర పడింది. సిపియం, స్వతంత్రుల మద్ధతుతో కాంగ్రెస్ పార్టీ చైర్మన్ పీఠాన్ని దక్కించుకుంది.

మహబూబాబాద్ ప్రతినిధి, ప్రభాతవార్త



2లో

## జనగామలో

# హై టెన్షన్..!

- మున్సిపల్ చైర్మన్ ఎన్నిక వాయిదా..!!
- ఇరువర్గాల పోటాపోటీ నినాదాలు.. తోపులాటలు
- చెదరగొట్టిన పోలీసులు

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : జనగామలో మున్సిపల్ చైర్మన్ ఎన్నిక ప్రక్రియ తీవ్ర ఉత్కంఠతోపాటు హైటెన్షన్‌కు దారితీసింది. జనగామ మున్సిపల్ కార్యాలయం వద్ద సోమవారం జరగాల్సిన చైర్‌పర్సన్, వైస్‌చైర్‌పర్సన్ ఎన్నిక నేపథ్యంలో మున్సిపల్ కార్యాలయం వద్ద కాంగ్రెస్ బీఆర్ఎస్ వర్గాల మధ్య పోటాపోటీ నినాదాలు, తోపులాటలు జరగడంతో శాంతిభద్రత సమస్య తలెత్తింది. ఈనేపథ్యంలో పరిస్థితులు అనుకూలంగా లేవని భావించిన ఎన్నికల అధికారులు చైర్‌పర్సన్, వైస్‌చైర్‌పర్సన్ ఎన్నికను వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. ఈ నిర్ణయం రాజకీయవర్గాల్లో పెనుదుమారం రేపింది.




# వెన్నుపోటు రాజకీయాలపై మంత్రి సీతక్క ఫైర్

## పార్టీకి నష్టం చేసి చర్యలు సహించబోమని ఘాటు హెచ్చరిక

## నల్లెల భరత్‌కు మంచి భవిష్యత్తుకి మంత్రి సీతక్క భరోసా..

## పార్టీ ప్రయోజనాలే ప్రాధాన్యంగా చంద్రకళ కి చైర్ పర్సన్ పీఠం

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త :** ములుగు మున్సిపాలిటీ నూతన చైర్‌పర్సన్‌గా ఎన్నికైన చింతనిప్పుల చంద్రకళ బిక్షపతి సన్మాన కార్యక్రమం రాజకీయంగా హాట్‌టాపిక్‌గా మారింది. కార్యక్రమానికి హాజరైన మంత్రి సీతక్క, ఎన్నికల లెక్కింపు తర్వాత నెలకొన్న చర్చలకు చెక్ పెట్టేలా స్పష్టమైన సందేశాలు ఇచ్చారు. కాంగ్రెస్ తరఫున గెలిచిన కౌన్సిలర్లందరినీ శాలువాలతో సత్కరించి అభినందించిన ఆమె.. పార్టీ క్రమశిక్షణ, ఐక్యత, నిబద్ధతలపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు.

### సేవ చేసినవారికే గుర్తింపు...

ములుగు మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేసిన ప్రతి కార్యకర్తకు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. చైర్‌పర్సన్ ఎంపికలో అన్ని కోణాల్లో ఆలోచించి, పార్టీ ప్రయోజనాల దృష్ట్యా చింతనిప్పుల చంద్రకళ బిక్షపతిని ఎన్నుకున్నామని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరికీ ఆశ ఉంటుంది.. కానీ అవకాశం ఒక్కరికి మాత్రమే వస్తుంది" అంటూ అసంతృప్తి వ్యక్తం చేస్తున్న వర్గాలకు సూటిగా సందేశం ఇచ్చారు. నిబద్ధతే ప్రమాణంగా... సీనియర్ నాయకుడిగా, ములుగు టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా బిక్షపతి చేసిన సేవలను మంత్రి గుర్తుచేశారు. ఎన్నో ఒత్తిడులు వచ్చినా పార్టీ మారకుండా నిలబడటం, కార్యకర్తలతో కలిసిమెలిసి పనిచేయడం, పట్టణ సమస్యలపై పూర్తి అవగాహన కలిగి ఉండటం ఇవే ఆయనకు ఈ పదవి రావడానికి కారణమని తెలిపారు."చిత్తశుద్ధి, కమిట్‌మెంట్ ఉన్న నాయకుడికి గౌరవం దక్కింది" అని వ్యాఖ్యానించారు.

### అవకాశం రాకపోయినా నిరుత్సాహం వద్దు.

పదవి ఆశించిన వారు నిరుత్సాహపడవద్దని, భవిష్యత్తులో అందరికీ మంచి అవకాశాలు వస్తాయని మంత్రి భరోసా ఇచ్చారు. తనకు ఎవరూ ఎక్కువ, తక్కువ కాదని అందరూ సమానమని స్పష్టం చేశారు. పార్టీ బలోపేతమే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

### వెన్నుపోటు రాజకీయాలపై ఫైర్

ములుగు మున్సిపాలిటీలో కొన్ని స్థానాల్లో పార్టీ ఓటమికి వెన్నుపోటు రాజకీయాలే కారణమని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. సొంత పార్టీలో ఉండి మోసం చేయడం క్షమించరాని విషయమని, అలాంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని కఠిన హెచ్చరిక జారీ చేశారు."ఎవరు ఏం చేశారో మాకు తెలుసు.. ఇది చివరి హెచ్చరిక" అని వ్యాఖ్యానించడం సభలో చర్చనీయాంశమైంది.

### నల్లెల భరత్‌కు భరోసా.

ములుగు జిల్లా మాజీ అధ్యక్షుడు నల్లెల కుమార్‌ను తనకి అన్నలాంటివారని మంత్రి పేర్కొన్నారు. ఆయన కుమారుడు నల్లెల భరత్‌కు ఇంకా వయసు ఉందని, భవిష్యత్తులో మరెన్నో మంచి అవకాశాలు వస్తాయని తెలిపారు. యువ నాయకత్వాన్ని ఎప్పుడూ ప్రోత్సహిస్తామని భరత్ కి హామీ ఇచ్చారు.డబ్బు రాజకీయాలకు చెక్.తమను ఓడించేందుకు రియల్ ఎస్టేట్ మాఫియా భారీగా డబ్బులు ఖర్చు చేసినా.. ప్రజలు మాత్రం కాంగ్రెస్‌కే మద్దతు ఇచ్చారని మంత్రి అన్నారు. కార్యకర్తలు ఐక్యంగా ఉంటే ఎలాంటి శక్తులైనా ఎదుర్కోవచ్చని పేర్కొన్నారు.

### సమిష్టి కృషితోనే విజయం.

ఇకపై అన్ని ఎన్నికల్లోనూ నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలని మంత్రి సీతక్క పిలుపునిచ్చారు. పార్టీ ప్రయోజనాలే ముఖ్యమని, వ్యక్తిగత ఆశలు పక్కనబెట్టి ముందుకు సాగితే విజయాలు వరుసగా వస్తాయని అన్నారు. సన్మాన సభలో వెన్నుపోటు రాజకీయాలపై మంత్రి చేసిన ఘాటు వ్యాఖ్యలు ములుగు రాజకీయాల్లో కొత్త చర్చకు దారితీశాయి. ఇక నుంచి పార్టీ క్రమశిక్షణ మరింత కఠినంగా అమలవుతుందనే సంకేతాలు మంత్రి నుండి స్పష్టంగా కనిపిస్తున్నాయి.





# జనగామలో హై టెన్షన్..!

## – మున్సిపల్ చైర్మన్ ఎన్నిక వాయిదా..!!

## – ఇరువర్గాల పోటాపోటీ నినాదాలు.. తోపులాటలు

## – చెదరగొట్టిన పోలీసులు

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** జనగామలో మున్సిపల్ చైర్మన్ ఎన్నిక ప్రక్రియ తీవ్ర ఉత్కంఠతోపాటు హైటెన్షన్‌కు దారితీసింది. జనగామ మున్సిపల్ కార్యాలయం వద్ద సోమవారం జరగాల్సిన చైర్‌పర్సన్, వైస్‌చైర్‌పర్సన్ ఎన్నిక నేపథ్యంలో మున్సిపల్ కార్యాలయం వద్ద కాంగ్రెస్ బీఆర్‌ఎస్ వర్గాల మధ్య పోటాపోటీ నినాదాలు, తోపులాటలు జరగడంతో శాంతిభద్రత సమస్య తలెత్తింది. ఈనేపథ్యంలో పరిస్థితులు అనుకూలంగా లేవని భావించిన ఎన్నికల అధికారులు చైర్‌పర్సన్, వైస్‌చైర్‌పర్సన్ ఎన్నికను వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. ఈ నిర్ణయం రాజకీయవర్గాల్లో పెనుదుమారం రేపింది.



### – కాంగ్రెస్ వర్సెస్ బీఆర్‌ఎస్..:

కాంగ్రెస్ నాయకులు క్షేత్రస్థాయిలో ఓడిపోతామనే భయంతోనే అధికారులపై ఒత్తిడి తెచ్చి ఎన్నిక ప్రక్రియను నిలిపివేయించారని బిఆర్‌ఎస్ శ్రేణులు ఆరోపిస్తున్నాయి. ప్రశాంతంగా సాగాల్సిన ఎన్నికను రణరంగంగా మార్చారని వారు విమర్శించారు. మరోవైపు, కాంగ్రెస్ నేతలు కూడా బీఆర్‌ఎస్ ఆరోపణలను తిప్పికొడుతూ, నిబంధనల ప్రకారమే అంతా జరుగుతోందని సమర్థించుకునే ప్రయత్నం చేశారు.

### – పోలీసుల లాఠీఛార్జ్..:

మున్సిపల్ చైర్మన్, వైస్‌చైర్మన్ ఎన్నిక నేపథ్యంలో బీఆర్‌ఎస్ కాంగ్రెస్ పార్టీలకు సమస్థాయిలో కౌన్సిలర్లు గెలుపొందగా నలుగురు స్వతంత్ర్య అభ్యర్థుల మద్దతుపై ఇరుపార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు భారీగా మున్సిపల్ కార్యాలయం వద్దకు చేరుకున్నారు. కాగా, బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి పార్టీ తరుపున గెలిచిన కౌన్సిలర్ అభ్యర్థులను కౌన్సిల్‌కు తరలిస్తుండగా పోలీసులు స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్‌హౌజ్‌వద్ద అడ్డుకోవడంతో పరిస్థితి అదుపుతప్పింది. ఈనేపథ్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున నినాదాలుచేస్తూ దూసుకవస్తుండడంతో పరిస్థితి అదుపు తప్పుతుండడంతో పోలీసులు బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలపై పోలీసులు లాఠీచార్జ్ చేశారు. ఈసంఘటనలో పలువురు కార్యకర్తలకు గాయాలు అయ్యాయి.

### –పోలీస్ అధికారుల తీరుపై విమర్శలు..:

ఈ గందరగోళంలో పోలీసులపాత్రపై ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి తీవ్రమైన ఆరోపణలు చేశారు. ముఖ్యంగా ఒకముస్లిం మహిళా కౌన్సిలర్‌ను డీసీపీస్థాయి అధికారి భయభ్రాంతులకు గురిచేశారని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సిన పోలీసులు అధికార పార్టీకి కొమ్ముకాస్తున్నారని, బాధ్యులైన డీసీపీ, ఏసీపీలపై డీజీపీకి ఫిర్యాదు చేస్తామని, వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

### అయోమయంలో మున్సిపల్ పాలన..:

చైర్మన్ ఎన్నిక వాయిదాపడడంతో మున్సిపాలిటీలో పాలనాపరమైన ప్రతిష్టంభన ఏర్పడింది. ప్రజల సమస్యలు పరిష్కరించాల్సిన వేదిక కాస్తా రాజకీయ ప్రయోజనాలకోసం రణస్థలిగా మారడంపై స్థానికులు విస్మయం వ్యక్తంచేస్తున్నారు. కాగా, నేడైనా మున్సిపల్ చైర్మన్, వైస్‌చైర్మన్ ఎన్నిక జరిగేనా అని ప్రజలు చర్చించుకుంటున్నారు.

### – వాయిదా పడిన మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్‌చైర్మన్ ఎన్నిక..: ప్రిసైడింగ్ అధికారి, ఆర్డీవో గోపీరామ్

జనగామ మున్సిపాలిటీకి సంబంధించి రేపటికి వాయిదాపడిన చైర్‌పర్సన్, వైస్‌చైర్ పర్సన్ ఎన్నికను స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఈనెల 17న మధ్యాహ్నం 12:30గంటలకు నిర్వహించడం జరుగుతుందని, ఇట్టి కార్యక్రమానికి వార్డు సభ్యులందరితోపాటు నమోదు చేసుకున్న ఎక్స్‌ఆఫీషియో సభ్యులు కూడా తప్పకుండా హాజరు కావాలని ప్రిసైడింగ్ అధికారి, ఆర్డీవో గోపీరామ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## మానుకోట మున్సిపాలిటి

# కాంగ్రెస్ కైవసం

## –చైర్మన్‌గా గుగులోతు జ్యోతి, వైస్ చైర్మన్‌గా సూర్ణపు సోమయ్య

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:** మహబూబాబాద్ మున్సిపాలిటి ఎన్నికలు ఈ నెల 11న జరుగగా 13న ఫలితాలు వెలువడడంతో ఏ పార్టీకి మ్యాజిక్ ఫిగర్ దక్కకపోవడంతో అన్ని పార్టీలో ఉత్కంఠ నెలకొంది. చైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకోవాలని ఇటు కాంగ్రెస్, అటు బీఆర్‌ఎస్ పార్టీలు పోటాపోటీగా ప్రయత్నాలు చేయగా చివరకు సోమవారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చైర్మన్‌గా ఎన్నికల అవడంతో ఉత్కంఠకు తెర పడింది. సిపియం, స్వతంత్రుల మద్ధతుతో కాంగ్రెస్ పార్టీ చైర్మన్ పీఠాన్ని దక్కించుకుంది. ఈ సందర్భంగా మున్సిపాలిటి కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రమాణస్వీకారంలో రిటర్నింగ్ అధికారిగా ఆర్డీవో కృష్ణవేణి, ఎన్నికల పరిశీలకులు శ్యాంసుందర్‌లాల్ వ్యవహరించారు. ముందుగా చైర్మన్ గుగులోతు జ్యోతి, వైస్ చైర్మన్‌గా సూర్ణపు సోమయ్య ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ 13 మంది అభ్యర్థులు, సిపిఎం 3, సత్వ తంత్రులు నలుగురు, ఎక్స్‌అఫిషియోగా ఎమ్మెల్యే ఓటుతో కలిపి మొత్తం 21ఓట్లతో కాంగ్రెస్ పార్టీ చైర్మన్,వైస్ చైర్మన్ పీఠాన్ని దక్కించుకున్నారు. అదే విధంగా బీఆర్‌ఎస్ పార్టీకి 12ఓట్లు రాగా, సిపిఐ-3, స్వతంత్రులు-1, ఎక్స్ అఫిషియో ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి ఓటుతో 17ఓట్లు వచ్చాయి. ఈ మేరకు రిటర్నింగ్ అధికారి 36మంది వార్డు సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా డీఎస్పి తిరుపతి రావు, పట్టణ సీఐ మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మూడంచెల భద్రత ఏర్పాటు చేశారు. కాగా మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ప్రమాణ స్వీకారాన్ని మరోక రోజు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు.

### –పొరపాట్లు మళ్లీ పునరావృతం కానీవ్వం:ఎమ్మెల్యే మురళినాయక్





రాష్ట్ర ఎన్నికల సంఘం రిజర్వేషన్ ఖరారు చేసిన నాటి నుండి దూకుడుగా ప్రచారం చేసినా అనివార్య కారణాల వలన సిపిఐతో దూరం కాగా సీపీయం పార్టీతో కలసి ఎన్నికలకు వెళ్లడం జరిగిందని ఎమ్మెల్యే మురళి నాయక్ తెలిపారు. ఫలితాలు వెలువడిన తర్వాత ఎన్నికల సమయంలో కొన్ని తప్పిదాలు జరిగిన మాటవాస్తవమేనని ప్రజలకు దూరమవ్తున్నట్లు సంకేతాలు ప్రజల్లోకి వెళ్లాయని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకుంటామని తెలిపారు. కొన్ని వార్డుల్లో ప్రచారంలో విఫలకావడంతో మెజార్టీ తగ్గిందని, రాబోయే రోజుల్లో ప్రజలకు మరింత దగ్గరై వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటామని అన్నారు. నూతనంగా ఎన్నికైన నూతన పాలకవర్గం మానుకోట మున్సి పాలిటిని అభివృద్ధి పథంలో నడిపిస్తామని తెలిపారు. అనంతరం నూతనంగా ఎన్నికైన వారందరికి శుభాకాంక్షలు తెలిపారు.





# గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకోవాలి
## -చిన్నపిల్లలకు టీకాలు వేయించాలి



దుగ్గొండి,ఫిబ్రవరి 16,ప్రభాతవార్త

గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకుంటే జన్మించే పసిపాపలు ఆరోగ్యవంతంగా జన్మిస్తారని ప్రాథమిక వైద్యాధికారి కిరణ్‌రాజ్ అన్నారు.మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం గర్భిణీస్త్రీలకు బిపి,షుగర్,రక్తపూత పరీక్షలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్టిన పసిపాపరే గంటలోపు మురిపాలు పట్టించాలన్నారు.చిన్నపిల్లలకు టీకాలు వేయిస్తే ఎలాంటి వ్యాధులు రావన్నారు.ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన వైద్యం అందేవిధంగా చేస్తామన్నారు.రాబోయే వేసవికాలంలో సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.గ్రామీణ ప్రాంత ప్రజలు దూరప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.గ్రామీణ ప్రాంత ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లి డబ్బులు ఖర్చు పెట్టుకోకుండా దగ్గరలో ఉన్న ఆసుపత్రిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.గ్రామాల్లో సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి అనునిత్యం సేవలు అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ సలోమి, హెచ్ఈఓ సాంబయ్య, స్టాఫ్‌నర్సు సబిత, ఎల్‌టి స్వప్న, ఫార్మసిస్టు విజయలక్ష్మీ, ఏఎన్ఎంలు కోమల, విజయలక్ష్మీ, రజిత, సునీత, ప్రభావతి, సరిత, ఆశాకార్యకర్తలు రమ, జయశ్రీ,రాధిక రమ తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు చట్ట రీత్యా నేరం



నెక్కొండ,ఫిబ్రవరి 16,ప్రభాతవార్త

బాల్య వివాహాలు చట్ట రీత్యా నేరం అని ఎస్సై ఎం.మహేందర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో మహిళ శిశు సంక్షేమ శాఖ,జెఆర్‌సి(జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్ )షేర్ స్వచ్ఛంద సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో బాల్య వివాహాలు నిర్మూలనపై అవగాహనకు ఏర్పాటు చేసిన ప్రచార రథాన్ని వారు జెండా ఊపి ప్రారంభించారు.అనంతరం ఎస్సై ఎం.మహేందర్ మాట్లాడుతూ బాల్య వివాహాలు చేస్తే మాతృ మరణాలతో పాటు శిశు మరణాలు కూడ సంభవిస్తాయి అన్నారు.బాలికల పుట్టిన తేదీలను మార్చి వివాహాలు చేస్తే సమాచారం అందించాలి అన్నారు. గ్రామాల్లో నూతనంగా ఎంపికైన సర్పంచులు, బాల్య వివాహాలు జరగకుండా చూసుకోవాలి అన్నారు. బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషి చెయ్యాలి అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ఎం.రవి, హెచ్‌పిసి ఎం.శ్యామ్ సుందర్, హెచ్‌పిసి అక్బర్,డబ్ల్యూపిసి వీనిత, షేర్ ఎన్‌జిఒ డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ టి.శిరీష, ప్రశాంతి, కల్పన గాయత్రి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## వేతనాలు పొందేందుకు ఇబ్బందులు

నడిగూడెం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :

వి బి జి రామ్ జి పథకంలో కొత్త నిబంధనలు అమలు చేయడంతో కూలీలు ఇబ్బందులు పడుతున్నారు. వేతనాలు పొందాలంటే జాతీయ బ్యాంకులు, తపాలా కార్యాలయాల్లో ఖాతాలు ప్రారంభించాలని నిబంధన విధించడంతో గ్రామాల్లో కూలీలు ఇబ్బందులు పడుతున్నారు. కూలీల వేతనాలు జాతీయ బ్యాంకులు తపాలా కార్యాలయాల్లో ప్రారంభించిన ఖాతాల్లో జమ చేస్తామని కొత్త నిబంధన వేధించడంతో గ్రామాల్లో కూలీలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. 202526 సంవత్సరానికి సంబంధించి ఈ పథకంలో కీలక మార్పులు చేశారు. 100 పని దినాలను 125 రోజులకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. వేతనాల చెల్లింపులు పారదర్శకత ఉండాలని ఉద్దేశంతో జాతీయ బ్యాంకుల ఖాతాలను తప్పనిసరి చేశారు. గ్రామీ ణ బ్యాంకుల ద్వారా చెల్లింపులు జరిగినప్పుడు ఆధార్ లింకు లేకపోవ డంతో సాంకేతిక సమస్యలు ఏర్పడి వేతనాలు సక్రమంగా అందలేదు.

## అత్యంత వైభవంగా పంగిడి మల్లన్న పెద్దపట్నం



తరిగొప్పుల, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :

తరిగొప్పుల మండలపరిధిలోని అబ్దుల్‌నాగారం గ్రామ శివారులోగల పంగిడి మల్లన్న ఆలయంలో మహాశివరాత్రి వేడుకల్లో భాగంగా సోమవారం పెద్దపట్నంను అత్యంత వైభవంగా నిర్వహించారు. బెల్లం పరమేశ్వర్, బెల్లం నరసయ్య ఒగ్గు కళాబృందం పంచవర్ణాలతో మహాపెద్దపట్నాన్ని వేశారు. రాత్రంతా శివనామస్మరణలతో జాగారం చేసిన భక్తులు పెద్దపట్నాన్ని ఎక్కేందుకు ఉత్సాహం కనబరిచారు. ముందుగా ఆలయ పూజారులు, యాదవసంఘం సభ్యులు ఉత్సవవిగ్రహాలను తీసుకొనిపట్నం దాటారు. వేడుకలో గ్రామసర్పంచ్ కావటి సుధాకర్, ఉపసర్పంచ్ నీలసంపత్ హాజరై ప్రత్యేకపూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మేకలరాజు, కాసాని గాలయ్య, బుట్టిశ్రీశైలం, గట్టయ్య, కుంభం రమేష్, పెండ్లి సంపత్, కటము నరేష్, అవరావ రమేష్, గాలి బిక్షపతి, కుమార్, గాలి పోశయ్య, అవరావ కనకయ్య, రాజు, మానుక కనకరాజు, యాదవసంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

చిల్పూర్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :



చిల్పూర్ మండలంలోని నష్కల్ జాతీయ రహదారిపై హన్మకొండ నుండి హైదరాబాద్ వస్తున్న ద్విచక్ర వాహనం వెనుకాలే వచ్చిన గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టిన సంఘటనలో మహిళ అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. స్థానిక ఎస్ఐ సిరిపురం నవీన్ కుమార్ తెలిపిన వివరాలు ప్రకారం.. జఫర్‌గఢ్ మండలం గ్రామానికి చెందిన బొమ్మెర సంధ్యారాణి (35)భర్తతో మండికొండ సమీపంలోని ప్రభుత్వ పాఠశాలలో తన కుమారుడిని హాస్టల్లో చేర్పించి తిరిగి స్వగ్రామానికి వెళ్తున్న క్రమంలో నష్కల్ సమీపంలో ద్విచక్ర వాహనంను గుర్తు తెలియని కారు ఢీకొట్టిన సంఘటనలో భార్య సంధ్యారాణి మృతి చెందింది. మృతురాలుకు కుమార్తె, కుమారుడు ఉన్నట్లు తెలిపారు. కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నవీన్‌కుమార్ తెలిపారు.

### ఉత్తమ ప్రతిభ కనబరచి జిల్లా గౌరవాన్ని నిలబెట్టాలి..
## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు రాష్ట్రస్థాయి క్రీడలు - జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జెండా ఊపి బస్సు ప్రారంభంతెలంగాణ ప్రభుత్వం పాఠశాల విద్యాశాఖ (సమగ్ర శిక్ష) ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల కొరకు రాష్ట్రస్థాయి ఆటల పోటీలను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.ఈ రాష్ట్రస్థాయి క్రీడా పోటీలలో పాల్గొనుటకు జిల్లా విద్యాశాఖ తరపున బయలుదేరిన విద్యార్థుల బస్సును సోమవారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులు క్రీడల్లో తమ ప్రతిభను చాటుకుని రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందాలని ఆకాంక్షి ంచారు. క్రీడలు శారీరక, మానసిక దృఢత్వాన్ని పెంపొందించడంతో పాటు ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయని తెలిపారు. ప్రభుత్వం సమగ్ర శిక్ష ద్వారా ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు అన్ని విధాలా ప్రోత్సాహం అందిస్తోందన్నారు.రాష్ట్రస్థాయి క్రీడా పోటీలలో పాల్గొనుటకు వివిధ మండలాల నుండి మొత్తం 26 మంది ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులు, 7 మంది తల్లిదండ్రులు బయలుదేరారు. జిల్లా తరపున పాల్గొంటున్న విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచి జిల్లా గౌరవాన్ని నిలబెట్టాలని కలెక్టర్ ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి ముద్దమల్ల రాజేందర్, జిల్లా సమీకృత విద్య కో-ఆర్డినేటర్, కమ్యూనిటీ మొబిలైజేషన్ ఆఫీసర్ శ్యామల రమేష్, జిల్లా విద్యాశాఖ అధికారులు, సిబ్బంది, మరియు ఇన్‌క్లూజివ్ ఎడ్యుకేషన్ రిసోర్స్ పర్సన్లు →

## నేరాలు-దారుణాలు

# ట్రాక్టర్ ను ఢీ కొట్టిన ఆటో
## -ప్రమాదంలో తల్లి కుమారుడికి తీవ్ర గాయాలు







నల్లబెల్లి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

జాతీయ రహదారిపై ఆగి ఉన్న ట్రాక్టర్ను ఢీ కొట్టిన సంఘటనలో తల్లి తోపాటు కుమారుడికి తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని జాతీయ రహదారికి సమీపంలో ఉన్నటువంటి బిల్లా నాయక్ తండ గ్రామ సమీపంలో రహదారి పక్కన నిలిచి ఉందా ట్రాక్టర్ ను మహబూబాద్ జిల్లా గూడూరు మండలం మట్టవాడ గ్రామానికి చెందిన తల్లి హరిబండి రత్నమాల తోపాటు కుమారుడు హరి బండి సునీల్ ఆటోలో ములుగు జిల్లా అడవి మల్లంపల్లి వైపు తమ వ్యక్తిగత పనుల నిమిత్తం వెళ్తుండగా ప్రమాదవశాత్తు రోడ్డుపై ఆగి ఉన్న ట్రాక్టర్ను ఢీకొట్టడంతో వీరిద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. ఈ రోడ్డు ప్రమాదాన్ని గమనించిన స్థానికులు స్థానిక పోలీసులకు సమాచారం అందించడంతో హుటాహుటిన పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను స్థానికుల సహకారంతో నర్సంపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. మెడకు తీవ్ర గాయాలైన సునీల్ పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు పేర్కొన్నట్లు తెలిసింది.

## బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించాలి



చెన్నారావుపేట, ఫిబ్రవరి 16, ప్రభాతవారనత

బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని మండలంలోని జల్లి గ్రామ సర్పంచ్ యాట సుధాకర్ అన్నారు. జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్, షేర్ స్వచ్ఛంద సంస్థ సంయుక్తంగా చేపట్టిన బాల్య వివాహాల నిర్మూలన ప్రచార రథాన్ని గ్రామ సర్పంచ్ సోమవారం జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పురాతన కాలం నుండి వస్తున్న సాంఘీక దురాచారాలు, మూఢనమ్మకాలను అరికట్టాలన్నారు. ప్రభుత్వాలు అందించే విద్యా అవకాశాలను ఉపయోగించుకొని బాలికలను ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ మేర్గు బాబు కారోబార్ రాజేందర్, సంస్థ డిస్ట్రిక్ కోఆర్డినేటర్, టీ.శిరీష, ప్రశాంతి, కల్పన, గాయత్రి, ప్రభాకర్ తదితరులు ఉన్నారు. అలాగే మండలంలోని పాతముగ్దుంపురం గ్రామంలో సైతం ఇదే కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ననుమాస కర్ణాకర్, పంచాయతీ కార్యదర్శి ఎండి.శంషోద్దీన్‌లు జెండా ఊపి ప్రారంభించారు. ఇందులో వార్డు సభ్యులు నాంపెల్లి సంపత్, దొనికల రాజమాత భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.



# జీవో 25ని రద్దుచేసి తరగతికి ఒక ఉపాధ్యాయుని కేటాయించాలి

**-రాష్ట్ర బడ్జెట్లో 20 శాతం నిధులు కేటాయించాలి**



**మహాముత్తారం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త** విద్యారంగంలో ఆశాస్త్రీయ విద్యా విధానాన్ని పెంపొందించే నయా ఉదారవాద, మనువాద ఆలోచనలకు వ్యతిరేకంగా శాస్త్రీయ విద్యా విధానాన్ని, అంతరాలు లేని అందరికీ సమానమైన విద్యను అందించాలని రాష్ట్ర బడ్జెట్లో 20 శాతం నిధులు కేటాయించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ కొమురయ్య భవనంలో విద్యా పరిరక్షణ కమిటీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా శాఖ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి లింగారెడ్డి మరియు ఎన్ తిరుపతిలు మాట్లాడుతూ..ఎన్ఐటి వరంగల్లో సెక్యులర్ విలువలను పెంపొం దించ కుండా హనుమాన్ చాలీసా అనే మతపరమైన కార్యక్రమాన్ని నిర్వహించడాన్ని ఈ రౌండ్ టేబుల్ సమావేశం ఖండించింది. కామన్ స్కూల్ సిస్టమ్‌ను ఏర్పాటు చేయాలని, పాఠశాల స్థాయి నుండి ఉన్నత విద్యా స్థాయి వరకు జరిగే విద్యా విధంసానికి వ్యతిరేకంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ చర్యలను ప్రజా ఉద్యమాల ద్వారా నిలువ రించాలని, పేద, బడుగు, బలహీన వర్గాలకు నాణ్యమైన గుణాత్మక విద్యను అందించాలంటే అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత మరియు ఉన్నత పాఠశాలలను తెరిపించి తరగతికి ఒక ఉపాధ్యాయుని చొప్పున నియమించాలని మాట్లాడారు. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగంలో పేర్కొనబడిన ప్రాథమిక హక్కులను హరించి వేసే విధంగా విద్యా రంగంలో నూతన జాతీయ విద్యా విధానం 2020 పేరుతో అనేక అంశాలను ప్రవేశపెట్టి ఒక వైపు ప్రైవేటీకరణను పెంచి పోషించే విధంగా మరొకవైపు మనువాద విధానాలను చెప్పిస్తూ బడుగు బలహీన వర్గాలకు విద్యను అందకుండా చేసే విధంగా చర్యలను ముమ్మరం చేసిందని పేర్కొన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవాలంటే అన్ని రంగాలలోని బడుగు, బలహీన వర్గాలు పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయాలన్నారు. ప్రపంచంలో శాస్త్రీయ దృక్పథం రోజురోజుకు అభివృద్ధి చెందుతున్న క్రమంలో భారతదేశంలో మాత్రం మూఢనమ్మకాలను పెంచి పోషించే విధంగా పురాతన కాలంలోని భావవాద విధానాలను ఈ ప్రభుత్వం ముందటికి తెచ్చి అమలు చేసే పద్ధతులను ముమ్మరం చేసిందని పేర్కొన్నారు. ఉదాహరణకు డార్విన్ పరిణామ సిద్ధాంతాన్ని ఎన్సీఈఆర్టీ నుండి తొలగించడం అనేది దీనికి ఉదాహరణ అన్నారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో అనేక రంగాలలో పనిచేస్తున్న ప్రజా సంఘాల బాధ్యులు. సమతా సైనిక్ దళ్ బాధ్యులు భార్గవ్, రైతు స్వరాజ్య వేదిక బాధ్యులు సమ్మయ్య, భారత బౌద్ధ మహాసభ బాధ్యులు శ్యామ్, గొల్ల కుర్మా సంఘ బాధ్యులు ఓదెలు, ఏఐఎఫ్‌బి బాధ్యులు చంద్రగిరి శంకర్, తెలంగాణ ప్రజా ఫ్రంట్ బాధ్యులు కిరణ్, కళాకారుడు నరేష్, డి టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు మరియు విద్యా పరిరక్షణ కమిటీ ప్రత్యేక ఆహ్వానితులు చిలువేరు అశోక్, విద్యా పరిరక్షణ కమిటీ అసోసియేట్ అధ్యక్షులు పి రమణారెడ్డి, విద్యా పరిరక్షణ కమిటీ జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాస్, సదానందం, ప్రవీణ్, డిటిఎఫ్ జిల్లా కమిటీ సభ్యులు వీరేశం ప్రభాకర్, డిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ సుదర్శన్, మహిళా సంఘం బాధ్యులు లావణ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశాన్ని విద్యా పరిరక్షణ కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి బి సేవా నాయక్ సమన్వయం చేయగా విద్యా పరిరక్షణ కమిటీ జిల్లా అధ్యక్షులు ఏ తిరుపతి అధ్యక్షత వహించారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశం ముగింపులో కొన్ని తీర్మానాలు చేశారు. జీవో నెంబర్ 25ని రద్దుచేసి తరగతికి ఒక ఉపాధ్యాయుని కేటాయించాలని, పేద ప్రజల బిడ్డలకు విద్యను అందించకుండా చేసి పాఠశాలలను మూసివేసే హేతుబద్ధీకరణను విరమించుకోవాలన్నారు. రాష్ట్ర బడ్జెట్లో విద్యకు 20%నిధులు కేటాయించాలని, యూని వర్సిటీలలో క్యాంపస్ ప్రజాస్వామ్యాన్ని భరించి వేసే చర్యలను ఉపసంహరించుకోవాలన్నారు.

# కోటగుళ్ల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం..!

**-భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**





**ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో** జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండల కోటగుళ్ల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేశామని, ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు పంపించామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా ఆదివారం రాత్రి ఎమ్మెల్యే కోటగుళ్లను సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావును సాదరంగా ఆహ్వానించారు. స్వామివారికి పూజలు నిర్వహించిన తర్వాత శివపార్వతుల కల్యాణోత్సవంలో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు గంగాధర్, నాగరాజులు ఆయనకు ఆశీర్వచనాలు అందజేశారు. ఆలయ ప్రాంగణంలో జాగరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని, కోటగుళ్ల 20 ఏళ్ల ప్రస్థానంపై ఆలయ ధర్మకర్త అట్లూరి వెంకటలక్ష్మి నరసింహారావు, పావన రాజ్యలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో తాళ్లపల్లి యాదగిరి గౌడ్ రచించిన పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పుస్తకం ప్రచురణకు ఏవిఎల్ఎన్ రావు దంపతులు, రచయిత తాళ్లపల్లి యాదగిరి గౌడ్‌లను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ..ఇప్పటికే కోటగుళ్ల అభివృద్ధికి రెండు కోట్లు కేటాయించామని, రాబోయే రోజుల్లో ఆలయ అభివృద్ధికి మరో 50 కోట్లు మంజూరు చేసేలా ప్రతిపాదనలు పంపించామని తెలిపారు. ఆలయ విశిష్ట నిర్వహణపై పుస్తకం ప్రచురించిన వారిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పోషకులు, నిర్వాహకులు, డాక్టర్ కోడూరు నవీన్ కుమార్, గణపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కట్కూరి రాధిక-శ్రీనివాస్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్, కోటగుళ్ల పరిరక్షణ కమిటీ గౌరవ అధ్యక్షులు మామిండ్ల మల్లికార్జున్ గౌడ్, మాజీ ఎంపీపీ వడ్లకొండ నారాయణ గౌడ్, మాజీ కో-ఆప్షన్ సభ్యులు ఎండి చోటెమియా, మాజీ సర్పంచ్ దూడపాక శంకర్, బోనాల రాజమౌళి, ఉపసర్పంచ్ ఒరుగంటి కృష్ణ గౌడ్ పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహం పక్కన ఫ్లెక్సీపై బిఆర్ఎస్ నేతల ఆగ్రహం..!

**-అధికారులు జోక్యం చేసుకొని ఫ్లెక్సీని తొలగించాలని డిమాండ్**

**కాటారం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త** కాటారం మండలకేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం పక్కన కాంగ్రెస్ నాయకులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ పై బిఆర్ఎస్ పార్టీ కాటారం మండల అధ్యక్షులు జోడు శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ యూత్ మండల అధ్యక్షులు రామిళ్ల కిరణ్, బిఆర్ఎస్ పార్టీ మండల అధికారి ప్రతినిధి జక్కు శ్రావణ్, నరివెద్ది శ్రీనివాస్‌లు సోమవారం ఆరోపించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..ఇట్టి ఫ్లెక్సీ ఏర్పాటు అంబేద్కర్ కీర్తిని తగ్గించేలా, దళిత బహుజన సమాజానికి అవమానమని అన్నారు. ఇలాంటి ఫ్లెక్సీల ఏర్పాటుతో రోడ్డుకు అడ్డంగా ఉండి యాక్సిడెంట్లు జరుగుతుంటాయని అన్నారు. కావున ఇట్టి ఫ్లెక్సీని వెంటనే తొలగించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలు జోక్యం చేసుకొని చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. భవిష్యత్‌లో ఇలాంటి సంఘటనలు రాకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.



# కాటారం వార్త

# కాళేశ్వరంలో వైభవంగా మహాశివరాత్రి ఉత్సవాలు..

**-అంగరంగ వైభవంగా ఆది ముక్తీశ్వరుడి కల్యాణం..**

**-నంది వాహనంపై ముక్తీశ్వరుడి విహారం...**



**మహదేవపూర్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త** దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాలు కన్నులపండువగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా సోమవారం ఆలయంలో విశేష పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు.

**-భక్తిశ్రద్ధలతో రుద్రాభిషేకాలు..పండిత సన్మానం...**

ఉదయం 8 గంటలకు స్వామివారికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించగా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు పూర్ణాహుతి, సదస్యం, మహదాశీర్వాద కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా వేద పండితులను ఆలయ మర్యాదలతో ఘనంగా సన్మానించారు.

**-అంగరంగ వైభవంగా ఆదిముక్తీశ్వరుడి కల్యాణం..**

సాయంత్రం 4 గంటలకు శ్రీ ఆదిముక్తీశ్వర స్వామి వారి కల్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. రాత్రి 8 గంటలకు అత్యంత కీలకమైన నాకబలి, నంది వాహన సేవ నిర్వహించారు. నంది వాహనంపై కొలువుదీరిన స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం పవళింపు సేవతో నేటి వేడుకలు ముగిశాయి. ఈ వేడుకల్లో ఆలయ కార్యనిర్వాహణ అధికారి ఎస్. మహేష్, గ్రామ సర్పంచ్ వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి, ఉప సర్పంచ్ చెమ్మాల సుధీర్ కుమార్, అర్చక బృందం, ఆలయ సిబ్బందితో పాటు వేలాది మంది భక్తులు పాల్గొని శివనామస్మరణతో కాళేశ్వరాన్ని పులకింపజేశారు.

# విద్యార్థుల సంక్షేమమే లక్ష్యం..

**-మహదేవపూర్ ఎస్టీ హస్టల్‌ను పరిశీలించిన ఎన్ఎస్‌యుఐ నాయకులు**



**మహదేవపూర్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త** మహదేవపూర్ ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులు పుప్పిరెడ్డి రంజిత్ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం మహదేవపూర్ మండల కేంద్రంలోని ఎస్టీ బాయ్స్ హాస్టల్‌ను ఎన్ఎస్‌యుఐ నాయకులు, కార్యకర్తలు సందర్శించారు. ఈ సందర్భంగా వారు హాస్టల్ ప్రాంగణాన్ని పరిశీలించి, విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం ఎన్ఎస్‌యుఐ బృందం హాస్టల్ వార్డెన్‌ను కలిసి పలు ముఖ్య అంశాలపై చర్చించారు. విద్యార్థులకు అందుతున్న భోజన నాణ్యత, తాగునీరు, పారిశుధ్య వ్యవస్థలను మెరుగుపరచాలని కోరారు. హాస్టల్‌లో విద్యార్థులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను వార్డెన్ దృష్టికి తీసుకెళ్లి, వాటిని వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. విద్యా సంవత్సరం దృష్ట్యా విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఎన్ఎస్‌యుఐ నాయకులు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ టౌన్ ప్రెసిడెంట్ శ్రవణ్ కుమార్, టౌన్ సెక్రటరీ మనోజ్, సోషల్ మీడియా ఇంచార్జి బిల్లా కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# సీనియార్టీకి గౌరవం

**చైర్మెన్ పీఠం చింతనిప్పుల చంద్రకళకు**
**ఉత్కంఠ పోరుకు తెర**
**మంత్రి సీతక్క కీలక పాత్ర.**
**30 ఏళ్ల రాజకీయ సేవలకి గుర్తింపు.**

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** మున్సిపల్ రాజకీయాల్లో రోజుల తరబడి కొనసాగిన ఉత్కంఠకు ఎట్టకేలకు సోమవారం మంత్రి సీతక్క ముగింపు పలికింది. ఊహాగానాలు, అంతర్గత చర్చలు, మద్దతు సమీకరణాల మధ్య చివరకు చింతనిప్పుల చంద్రకళ మున్సిపల్ చైర్మెన్‌గా ఎంపికయ్యారు. పలువురు ఆశావహులు బరిలో ఉండటం, వర్గాల మధ్య లెక్కలు మారటం, రోజుకో పేరు వినిపించడం వంటి పరిణామాల మధ్య చంద్రకళ పేరు ఖరారవడం పార్టీలో సీనియార్టీకి ఇచ్చిన ప్రాధాన్యతగా భావిస్తున్నారు.

### ఉత్కంఠ పోరులో చివరకు చింతనిప్పుల చంద్రకళకే పీఠం..

చైర్మెన్ పదవి కోసం పార్టీలో అంతర్గతంగా గట్టి పోటీ నెలకొంది. "కొత్తవారికి అవకాశం ఇవ్వాలి" అన్న వాదనకు ఎదురుగా, "ఎన్నో ఏళ్లుగా పార్టీ జెండాను మోసిన వారికి గుర్తింపు రావాలి" అన్న అభిప్రాయం బలంగా వినిపించింది. స్థానిక నేతల మధ్య చర్చలు, పై స్థాయి సంప్రదింపులు, సామాజిక సమీకరణాలు అన్ని కలిసి చివరకు అనుభవానికే తల వంచాయి. చివరి క్షణాల వరకు ఉత్కంఠ కొనసాగిందని, పలుమార్లు పేర్లు మారినప్పటికీ తుదకు సీనియార్టీ, నిబద్ధత, విశ్వసనీయత అంశాలే నిర్ణయాత్మకంగా మారాయని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

### మంత్రి సీతక్క నిర్ణయం కీలకం

ఈ ఎంపిక వెనుక మంత్రి సీతక్క చురుకైన పాత్ర పోషించినట్లు సమాచారం. పార్టీకి నమ్మకంగా ఉండటం, ఎలాంటి వివాదాలు లేకుండా దీర్ఘకాలం సేవ చేయడం, కష్టకాలంలో ముందుండటం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని చంద్రకళకు మద్దతు తెలిపినట్లు తెలుస్తోంది. పార్టీ శ్రేణుల్లో "సేవ చేసినవారికి గౌరవం దక్కాలి" అన్న భావన బలపడేలా ఈ నిర్ణయం తీసుకున్నారనే చర్చ నడుస్తోంది.

### మూడు దశాబ్దాల రాజకీయ ప్రయాణానికి ఫలితం.

చింతనిప్పుల చంద్రకళ కుటుంబం దాదాపు 30 ఏళ్లుగా రాజకీయాల్లో చురుకుగా కొనసాగుతున్నారు. గ్రామస్థాయి నుంచి మున్సిపల్ స్థాయి వరకు పార్టీ బలోపేతానికి కృషి చేశారు. ప్రజా సమస్యలపై స్పందిస్తూ, నాయకత్వానికి అండగా నిలుస్తూ తనకంటూ ప్రత్యేక ముద్ర వేశారు. ఎన్నికల సమయంలో సమన్వయం చేయడం, వర్గాల మధ్య సమతుల్యత సాధించడం, పార్టీకి అనుకూల వాతావరణం తీసుకురావడంలో ఆమె పాత్ర కీలకమని స్థానిక నాయకులు గుర్తుచేస్తున్నారు. ఈ నేపథ్యమే చైర్మెన్ బాధ్యతలు అప్పగించడానికి దోహదం చేసిందని భావిస్తున్నారు.

### ఆశావహుల స్పందన..

పదవిని ఆశించిన ఇతర నాయకులు కూడా పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉంటామని ప్రకటించినట్లు సమాచారం. అధిష్ఠానం తీసుకున్న నిర్ణయాన్ని గౌరవిస్తూ అభివృద్ధి కోసం కలిసి పనిచేస్తామని పలువురు తెలిపారు. దీంతో పార్టీలో ఏకతాటి వాతావరణం నెలకొనే అవకాశం ఉందని భావిస్తున్నారు.

### మహిళా నాయకత్వానికి ప్రోత్సాహం

చంద్రకళ ఎంపికను మహిళా నాయకత్వానికి ప్రాధాన్యంగా కూడా విశ్లేషిస్తున్నారు. అనుభవం ఉన్న మహిళా నేతకు కీలక బాధ్యతలు ఇవ్వడం





ద్వారా భవిష్యత్తులో మరిన్ని మహిళలకు అవకాశాలు కల్పించే దిశగా ఇది సంకేతమని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

### ముందున్న సవాళ్లు.. భారీ అంచనాలు

చైర్మెన్‌గా బాధ్యతలు చేపట్టబోయే చంద్రకళ ముందున్న పని తేలిక కాదు. పట్టణంలో తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, డ్రైనేజీ, వీధి దీపాలు వంటి సమస్యలు ప్రాధాన్యతగా పరిష్కరించాల్సి ఉంటుంది. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడం, ఆదాయ వనరులను పెంచడం, పారదర్శక పాలన అందించడం వంటి అంశాల్లో ఆమె పనితీరు కీలకం కానుంది.

### పీఠం కాదు.. సేవే ముఖ్యం"

ఉత్కంఠ పోరులో విజయం సాధించినప్పటికీ, ఇప్పుడు ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడమే అసలు లక్ష్యమని చంద్రకళ అనుచరులు చెబుతున్నారు. పదవి కంటే పనులతో గుర్తింపు తెచ్చుకోవాలని ఆమె భావిస్తున్నారని సమాచారం. పార్టీలోనూ, పట్టణ ప్రజల్లోనూ ఆమెపై పెద్ద ఎత్తున ఆశలు నెలకొన్నాయి.

# ములుగు వార్త

## పరారీలో దొంగ

**కోర్టుకు హాజరు కావాలని ఆదేశం.**

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.** తమిళనాడుకు చెందిన రాజ మణిఖాన్ ప్రకాష్‌పై దోపిడీ కేసులో కోర్టు నాన్‌బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. నిందితుడు ఇంటి గేటు దూకి లోపలికి ప్రవేశించి, తాళాలు పగులగొట్టి యజమానిని, ఆయన భార్యను కత్తులతో బెదిరించి బంగారం, నగదు దోచుకుని పరారైనట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం.. తమిళనాడు రాష్ట్రానికి చెందిన రాజ మణిఖాన్ ప్రకాష్ (తండ్రి: రాజ మణి ఖాన్) ఫిర్యాదుదారుడి ఇంట్లోకి చొరబడి, బాధితురాలి మెడలో ఉన్న సుమారు నాలుగు తులాల బంగారు ఆభరణాలు, రూ.10 వేల నగదు 2014 వ సంవత్సరంలో బలవంతంగా అపహరించాడు. మొత్తం సుమారు రూ.1.10 లక్షల విలువైన సొత్తుతో పారిపోయాడు. ఈ ఘటనపై ములుగు పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నెం.278/2014గా, సెక్షన్ 397 ఐపీసీ కింద కేసు నమోదు చేశారు. అనంతరం ఛార్జ్ షీట్ దాఖలు చేయగా, ఎస్‌సీ నెం.434/2022గా సంబంధిత కోర్టులో విచారణ కొనసాగుతోంది. అయితే నిందితుడు కోర్టుకు హాజరు కాకపోవడంతో 28 ఏప్రిల్ 2025 నుంచి నాన్‌బెయిలబుల్ వారెంట్ పెండింగ్‌లో ఉంది. అతడు తన చిరునామాలో అందుబాటులో లేకపోవడంతో కోర్టు సీఆర్‌పీసీ సెక్షన్లు 82, 83 ప్రకారం ప్రకటనలు జారీ చేసింది. ఆ ప్రకటనల ప్రతులను పలు బహిరంగ ప్రదేశాల్లో అంటించారు. నిందితుడి గురించి ఎవరైనా సమాచారం తెలిసిన వారు ములుగు పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్‌ను 8712670082 నంబర్‌కు సంప్రదించాలని లేదా సంబంధిత కోర్టుకు తెలియజేయాలని పోలీసులు కోరారు. ఇక నిందితుడు 10 ఏప్రిల్ 2026న లేదా అంతకు ముందు ఉదయం 10.30 గంటలకు ములుగులోని ఏఎస్‌జే కోర్టుకు తప్పనిసరిగా హాజరు కావాలని ములుగు ఎస్ఐ ఆదేశాలు జారీ చేశారు.

## కాళేశ్వరంలో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు..!

**-మహాశివరాత్రి జాతర అనంతరం ప్రత్యేక చర్యలు**



**మహదేవపూర్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త** మహా శివరాత్రి-2026 పర్వదినాన్ని పురస్కరించుకుని గ్రామంలో ఘనంగా జరిగిన జాతర అనంతరం సోమవారం గ్రామ పరిధిలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలను చేపట్టారు. జాతర సందర్భంగా భక్తుల రద్దీ వల్ల రోడ్లపై పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించి, గ్రామాన్ని తిరిగి పరిశుభ్రంగా మార్చేందుకు పంచాయతీ యంత్రాంగం నడుం బిగించింది. మండల పంచాయతీ అధికారులు, గ్రామ సర్పంచ్ వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి, ఉప సర్పంచ్ చెమ్మాల సుధీర్ కుమార్ మరియు పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ ప్రత్యక్ష పర్యవేక్షణలో ఈ పారిశుద్ధ్య పనులు నిర్వహించబడ్డాయి. జాతర ముగిసిన వెంటనే రోడ్లన్నింటినీ ఊడ్చి, చెత్తను ట్రాక్టర్ల ద్వారా తరలించారు. అనంతరం అంటువ్యాధులు ప్రబలకుండా రోడ్లకు ఇరువైపులా మరియు మురుగు కాలువల వద్ద బ్లీచింగ్ పౌడర్‌ను చల్లించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. "జాతర ముగిసిన వెంటనే గ్రామంలో అపరిశుభ్రత వల్ల ప్రజలు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో ఈ ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ప్రతి వీధిని శుభ్రం చేయడంతో పాటు, పారిశుద్ధ్య కార్మికులు నిరంతరం అందుబాటులో ఉండి పనులను పూర్తి చేశారు" అని తెలిపారు. పంచాయతీ అధికారులు మాట్లాడుతూ..ప్రజారోగ్యం దృష్ట్యా ఇలాంటి పారిశుద్ధ్య కార్యక్రమాలను ఎప్పటికప్పుడు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. గ్రామస్తులు మరియు భక్తులు పంచాయతీ పాలకవర్గం మరియు అధికారుల సత్వర స్పందన పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## పురపాలక పీఠం కొలువుతీరిన కొత్త నాయకత్వం

**చైర్మన్‌గా చంద్రకళ,**
**వైస్ చైర్మన్‌గా ఆసియా షాహిన్.**





**ములుగు ప్రభాతవార్త,** ములుగు పురపాలక సంఘానికి కొత్త నాయకత్వం ఏర్పడింది. 6వ వార్డు కౌన్సిలర్ చింతనిప్పుల చంద్రకళను చైర్మన్‌గా, 14వ వార్డు కౌన్సిలర్ ఆసియా షాహిన్‌ను వైస్ చైర్మన్‌గా కౌన్సిలర్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఎన్నికను అధీకృత అధికారి, ములుగు పురపాలక సంఘం, రాజస్వ మండల అధికారి ఎన్. వెంకటేష్ నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో 20 మంది కౌన్సిలర్లతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి ఎక్స్ అఫిషియో సభ్యురాలు, పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క హాజరయ్యారు. మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు గంగాధర్ ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన చైర్మన్ చంద్రకళ, వైస్ చైర్మన్ ఆసియా షాహిన్‌లు పట్టణ అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## కౌన్సిలర్‌లను సన్మానించిన టిబీజీకేఎస్ నాయకులు

**భూపాలపల్లి, ఫిబ్రవరి16, ప్రభాతవార్త** ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో భూపాలపల్లిలో బిఆర్ఎస్ పార్టీ నుండి రత్నం సుమాంజలి, బోగం నరేందర్‌లు విజయం సాధించగా సోమవారం ప్రమాణ స్వీకారం అనంతరం తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. బ్రాంచీ వైస్ వైస్ ప్రసిడెంట్ బడితెల సమ్మయ్య ఆద్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కౌన్సిలర్‌గా ఎన్నికైన ఇద్దరు కౌన్సిలర్‌లకు శాలువా కప్పి సన్మానం చేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.



# కన్నుల పండుగగా శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో శివపార్వతుల కళ్యాణం

కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న
మంత్రి దనసరి అనసూయ సీతక్క ....





**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :** ఆదివారం వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామంలో ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన కాకతీయుల అద్భుత శిల్ప సౌందర్యం కలిగిన రామప్ప శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం లో శివపార్వతుల కళ్యాణం కన్నుల పండుగ అంగరంగ వైభవంగా జరిగింది. మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క రామప్ప దేవాలయం శ్రీ రామలింగేశ్వర స్వామివారిని దర్శించుకుని పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారులు మంత్రి అనసూయ సీతక్కకు తీర్థ ప్రసాదాలు అందించారు. అనంతరం మంత్రి శివపార్వతుల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు.రామప్ప ఆలయ ప్రాంగణంలో జాగరణ భక్తులకోసం ఏర్పాటుచేసిన శాతరాజు నవ్యజా పేరిణి బృందం విద్యారణ్య ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల 12 మంది విద్యార్థుల నృత్య కలప్రదర్శన , ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ఆలయ ఈవో, బిల్లా శ్రీనివాస్, రామప్ప ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్, మిల్కూరి ఐలయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అశోక్ దంపతులు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం మహాశివరాత్రి ఉత్సవాలు విజయవంతం..

-ఆలయ ఆదాయం మొత్తం రూ.23,34,554/-

-వివరాలు వెల్లడించిన ఆలయ ఈఓ మహేష్



**మహదేవపూర్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలోని శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి దేవస్థానంలో మూడు రోజుల పాటు మహాశివరాత్రి మహోత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వివిధ శాఖల అధికారులు, ఉద్యోగుల సమన్వయంతో ఈ జాతర దిగ్విజయోత్సవంగా ముగిసింది.

-అధికారులకు ధన్యవాదాలు..

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, సబ్ కలెక్టర్ మాయాంక్ సింగ్ అధికారులను సమన్వయపరిచి ఉత్సవాలను విజయవంతం చేశారు. భక్తులకు అవాంఛిత సంఘటనలు జరగకుండా ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసిన జిల్లా ఎస్పీ గారు, పోలీస్ అధికారులు, సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు. అలాగే పారిశుద్ధ్య పనుల్లో శ్రద్ధ చూపిన జిల్లా పంచాయతీ అధికారి, గ్రామ సర్పంచ్, మెడికల్ అండ్ హెల్త్, రూరల్ వాటర్ సప్లై, ఆర్టీసీ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాళేశ్వరం గ్రామస్తులు, దేవస్థాన అర్చకులు, సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.

-మీడియా ప్రచారానికి కృతజ్ఞతలు..

పత్రికలు, టీవీ ఛానళ్ల ద్వారా గ్రామ గ్రామాల్లోకి మహాశివరాత్రి ఉత్సవాలను ప్రచారం చేసిన ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా వార్తా కర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు. ఈ ప్రచారం వల్ల భక్తుల హాజరు ఎక్కువగా రావడానికి దోహదపడింది.

-ఆదాయ వివరాలు...

మహాశివరాత్రి సందర్భంగా లడ్డు, పులిహోర ప్రసాదాల విక్రయంతో రూ.14,49,100, వివిధ టికెట్లు, సేవల ద్వారా రూ.8,85,454 సహా మొత్తం రూ.23,34,554 ఆదాయం వచ్చిందని ఆలయ ఈఓ మహేష్ వెల్లడించారు.

# మంథని మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్‌కు ఘన సన్మానం..

మహదేవపూర్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త



మంథని పట్టణంలో ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో 11వ వార్డు కౌన్సిలర్‌గా ఘన విజయం సాధించిన వోడ్నాల శ్రీనివాస్ సోమవారం మున్సిపల్ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ విజయాన్ని జరుపుకునేందుకు మంథని క్యాంప్ కార్యాలయంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు.

-టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు ఆధ్వర్యంలో కార్యక్రమం..

ఈ సందర్భంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు ఆధ్వర్యంలో జరిగింది. నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీనివాస్‌కి పూలమాలలు వేసి, శుభాకాంక్షలు తెలిపారు. పట్టణ ప్రజలు, అభిమానులు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు.

-ప్రజల అభివృద్ధికి అంకితభావం : కట్కం అశోక్

ఈ సందర్భంగా 11వ వార్డు ఇంచార్జి మరియు మహాదేవపూర్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కట్కో అశోక్ గారు మాట్లాడుతూ..ప్రజల ఆశీస్సులతో చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన వోడ్నాల శ్రీనివాస్ మంథని పట్టణ అభివృద్ధికి అంకితభావంతో కృషి చేస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. "ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే ప్రజాపరిపాలన అందిస్తూ, మంథని అభివృద్ధికి కొత్త దిశను చూపుతారు" అని అన్నారు. ఈ కార్యక్రమంలో గుడాల శ్రీనివాస్, బుర్రి శివరాజ్, మోతే సాంబయ్య, గోగుల మధుకర్ మరియు స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.




# పిల్లలకు పోషక విలువల ఆహారాన్ని అందించాలి

సర్పంచ్ బానోత్ సీతారామ నాయక్



**గోవిందరావుపేట ప్రభాతవార్త.** ఆరు నెలలు దాటిన పిల్లలకు తల్లిపాలతో పాటు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించాలని లక్నవరం గ్రామపంచాయతీ సర్పంచ్ బానోత్ సీతారాం నాయక్ అన్నారు. సోమవారం లక్నవరం పంచాయతీ దుంపలగూడెం గ్రామంలో అంగన్వాడీ వన్ సెంటర్ లో టీచర్ దీప ఆధ్వర్యంలో అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీతారాం నాయక్ హాజరై మాట్లాడారు. పిల్లలకు వారి వయసును బట్టి పెరిగే విధంగా బరువుకు సరిపడా ఉండే ప్రకారంగా సమతుల్యంగా అంగన్వాడీ కేంద్రాల్లో ఇస్తున్న పోషకాహారాన్ని పిల్లలకు ఇవ్వడంతో పాటు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. టీచర్ దీప మాట్లాడుతూ, పిల్లలకు ఏ రూపంలో ఎంత మోతాదులో ఆహారాన్ని అందించాలి. పరిశుభ్రత తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పిల్లలు బాలింతలు తల్లిదండ్రులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# మంత్రి సీతక్కను సన్మానించిన చల్వాయి కాంగ్రెస్ నాయకులు

గోవిందరావుపేట ప్రభాతవార్త



ములుగు మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిన సందర్భంగా, మంత్రి దనసరి సీతక్క నీ చల్వాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చల్వాయి సర్పంచ్ మేకల రాధా సుదర్శన్ లు మాట్లాడుతూ ములుగు జిల్లా తొలి మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ సాధించిన అభివృద్ధికి ప్రజలు పట్టం కట్టారని చరిత్రలో మునిసిపల్ తొలి చైర్మన్ పేరు నిలిచిపోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో, జిల్లా మహిళా కాంగ్రెస్ కార్యదర్శి మాజీ ఎంపీటీసీ గుండెబోయిన నాగలక్ష్మి అనిల్ యాదవ్, జిల్లా కార్యదర్శి గనపాక సుధాకర్,యూత్ కాంగ్రెస్ నాయకులు తాటి శ్రీను మరియు తదితరులు పాల్గొన్నారు

# ఆర్టీసీ బస్సు ఢీ కొట్టిన ప్రమాదంలో యువకుడు మృతి

గోవిందరావుపేట ప్రభాతవార్త.

మండలంలోని చల్వాయి గ్రామంలో 163వ జాతీయ రహదారిపై ఆదివారం రాత్రి 12 గంటల సమయం తర్వాత హన్మకొండ నుండి ఏటురునాగారం వెళ్తున్న టి ఎస్ ఆర్టిసి బస్సు ఢీ కొట్టిన ఘటనలో గాదే రంజిత్ రెడ్డి 35 యువకుడు మృతి చెందాడు. స్థానికుల కథనం ప్రకారం రంజిత్ రెడ్డి రోడ్డు క్రాస్ చేస్తున్న సమయంలో ఆర్టీసీ బస్సు ఢీకొట్టడం జరిగిందని తెలుపుతున్నారు. బస్సు వేగంగా ఉండడం వల్ల ప్రమాద తీవ్రతకు యువకుడు ప్రమాద ప్రాంతంలో వెంటనే మృతి చెందినట్లు తెలుపుతున్నారు. పసర పోలీసులు ప్రమాద స్థలికి చేరుకుని యాక్సిడెంట్ జరిగిన తీరును తెలుసుకొని ప్రమాద స్థలిని పరిశీలించారు. ఏటూర్ నాగారం వెళుతున్న పోలీస్ స్టేషన్ ఏ.ఎస్. పి. మనన్ బట్ కూడా ప్రమాద ప్రాంతాన్ని పరిశీలించారు. ప్రమాదం జరిగిన తీరును స్థానికులను అడిగి తెలుసుకున్నారు.

# క్యాలండర్‌ను ఆవిష్కరించిన సింగరేణి జీఎం

**భూపాలపల్లి, ఫిబ్రవరి16, ప్రభాతవార్త** భూపాలపల్లి సింగరేణి ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలండర్‌ను సోమవారం సింగరేణి జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్‌రెడ్డి సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఏర్రయ్య, క్రాంతికుమార్, శ్రావన్‌కుమార్, అసోసియేషన్ వ్యవస్థాపక అద్యక్షులు ఎంవి రావు, వైస్ ప్రెసిడెంట్ గడిపే చక్రపాణి, బ్రాంచీ ప్రధాన కార్యదర్శి మండల శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ జనగాం రాయమల్లు, ఇతర అధికారులు , నాయకులు పాల్గొన్నారు.

# థౌజెండ్ పిల్లర్స్ లయన్స్ క్లబ్ కు ఓవరాల్ చాంపియన్

**ప్రభాతవార్త సుబేదారి:**

లయన్స్ ఇంటర్నేషనల్ 320ఎఫ్ నాలుగవ రీజన్ రామప్ప రీజన్ మీట్ లో థౌజెండ్ పిల్లర్స్ లయన్స్ క్లబ్ ఓరల్ ఛాంపియన్ సాధించింది. రీజన్ చైర్పర్సన్ ఊరుగొండ రాజేందర్ అధ్యక్షతన మయూరి గార్డెన్ లో అంగరంగ వైభవంగా జరిగిన రీజన్ మీట్ లో లయనిస్టిక్ ఇయర్ 202526 లో చేసిన సేవ కార్యక్రమాల వివరాలతో నిర్వహించె బ్యానర్ ప్రజెంటేషన్ లో థౌ జెండ్ పిల్లర్స్ లయన్స్ క్లబ్ కు బెస్ట్ బ్యానర్ ప్రజెంటేషన్ అవార్డు దక్కించుకోవడం జరిగింది. దీంతోపాటు బెస్ట్ ప్రెసిడెంట్, బెస్ట్ సెక్రెటరీ, బెస్ట్ హెల్త్ క్యాంప్స్, బెస్ట్ అంగర్ రిలీఫ్, బెస్ట్ క్యాలెండర్ ఆఫ్ ఈవెంట్స్, బెస్ట్ నీడ్ బేస్డ్ ఆక్టివిటీస్, బెస్ట్ ఇన్ ప్రోగ్రామ్స్, బెస్ట్ ఇన్ డయాబెటిక్ క్యాంప్స్, బెస్ట్ ఫోటో ఎగ్జిబిషన్, అవార్డులను జిల్లా గవర్నర్ లయన్ చంద్రశేఖర్ ఆర్య, మొదటి ఉపగవర్నర్ నరహరి సుధాకర్ రెడ్డి, రెండవ ఉపగవర్నర్ హరికిషన్ రెడ్డి, రీజన్ చైర్ పర్సన్ ఉరుగొండ రాజేందర్ చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు పరికిపండ్ల వేణు, సెక్రటరీ వైద్యం రాజగోపాల్ లు మాట్లాడుతూ రీజన్ స్థాయిలో సేవా కార్యక్రమాలలో



బెస్ట్ క్లబ్ గా వివిధ విభాగాలలో బహుమతులు రావడానికి క్లబ్ సభ్యులు అందించిన సహాయ సహకారాలే అన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సీనియర్ సభ్యులు వేణుమాధవ్, నరేందర్, అంజిరెడ్డి, మురళి, వామనరావు, రమేష్, చంద్రశేఖర్, శ్రవణ్ కుమార్, కరుణాకర్ రెడ్డి, సత్యనారాయణ, సురేష్ తదిత తదితరులు పాల్గొన్నారు.

## చలో సెక్రటేరియట్ పోస్టల్ బహుకరణ

**ఫిబ్రవరి 16, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**

రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయనందున పలుమార్లు రిప్రజెంటేషన్ చేసినా కూడా స్పందన లేనందున రాష్ట్ర జేఏసీ ఆధ్వర్యంలో తేదీ 24 ఫిబ్రవరి 2026న చలో సెక్రటేరియట్ కార్యక్ర్నమ తీసుకున్నామని జెసి చైర్మన్ ఈదురు వెంకన్న అన్నారు. ఈ సందర్భంగా చలో సెక్రటేరియట్ పోస్టర్ ను వరంగల్ రీజియన్ హెడ్ క్వార్టర్ లోని మూడు డిపోల గేట్ల ముందు ఆర్టీసీ కార్మికుల సమక్షంలో రాష్ట్ర జేఏసీ చైర్మన్ ఈదురు వెంకన్న నాయకత్వంలో వరంగల్ రీజియన్ జెఏసి నాయకులు , ఎం శ్రీనివాస్, సిహెచ్ యాకస్వామి, జి ఎస్ పానీ, యు ఆర్ కృష్ణ, బట్టు స్వామి, ఎస్ ఆర్ కుమార్ ఆధ్వర్యంలో హనుమకొండ , వరంగల్ 1, వరంగల్ 2, డిపోల ముందు ఫిబ్రవరి 24 చలో సెక్రటేరియట్ పోస్టల్ ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ ఈదురు వెంకన్న పాల్గొని ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈనెల 24 ఫిబ్రవరి 2026న ఇందిరా



పార్క్ నుండి సెక్రటేరియట్ వరకు చలో సెక్రటేరియట్ కార్యక్రమం తీసుకున్నామని.... ఈ కార్యక్రమంలో అన్ని డిపోల నుండి యూనియన్లకు అతీతంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. సోమవారం ఉదయం మూడు డిపోల ముందు జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు బి.యన్ చారి, టి.శ్రీనివాస్, ఆర్ శ్రీధర్, రాజేశ్వర్, బి ఎల్లయ్య, మండరాజు, రమేష్, పసునూరి రవీందర్, ముత్యాల రవీందర్, కమరున్నిసా బేగం, అర్చన, ఎం . నరసయ్య, శ్యామ్, శ్రీ పాల్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్

**ఫిబ్రవరి 16, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:వరంగల్ పశ్చిమ నియోజకర్గంలో బీఆర్ఎస్ పార్టీకి గట్టి షాక్ తగిలింది, సోమవారం బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు ప్రజాపాలనకి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాజీపేట కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుంటి కుమారస్వామి ఆధ్వర్యంలో పలువు బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి బాలసముద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం పార్టీలో చేరినవారిని ఉద్దేశించి ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ కండువా ఒంటి మీద ఉండడం ఒక గౌరవప్రదం అని అ గౌరవాన్ని అలాగే కాపాడాలని కోరారు, ప్రతి కాంగ్రెస్ కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకునే బాధ్యత తనదేనని అన్నారు. ప్రతి నిమిషం



అందుబాటులో ఉంటానని ఎవరికి ఏ సమస్య ఉన్నా వెంటనే తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అబూబకర్ మరియు రాష్ట్ర కాంగ్రెస్ యువజన నాయకులు విష్ణు వర్ధన్ రెడ్డి తదితరులు ఉన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరినవారిలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సర్వర్, షేక్ గులాం రసూల్, యూసుఫ్, రాజు, విఘ్నేశ్, రవి తో పాటుగా సుమారు 40 మంది నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## సేవాలాల్ మహారాజ్ జయంతిని సెలవు దినం గా ప్రకటించాలి

**ఫిబ్రవరి 16, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:సేవలల్ మహారాజ్ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించకపోవడంతో హనుమకొండ అంబేద్కర్ జంక్షన్ లో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. సేవాలాల్ విద్యార్థి సేన హన్మకొండ జిల్లా అధ్యక్షులు కునుసోతు మురళి నాయక్ మరియు సేవాలాల్ సేన వరంగల్ జిల్లా అధ్యక్షులు ఇస్లావత్ మోహన్ నాయక్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేస్తుండగా పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు. తెలంగాణ రాష్ట్రంలో లంబాడీల జనాభా 30 లక్షల పై చిలుకు ఉన్న లంబాడ వారి యొక్క ఓట్లతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం గద్దెనెక్కి మొన్న జరిగిన మున్సిపల్ ఎలక్షన్ లో కూడా గిరిజనుల ఓట్లతో అధిక స్థానంలో గెలుపొందిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం లంబాడి తెగకు చెందిన ఆరాధ్య దేవుడు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతిని ఫిబ్రవరి 15వ తేదీన అధికారికంగా సెలవు దినం ప్రకటించకపోవడంతో బగ్గు మన్న సేవాలాల్ సేన. సేవాలాల్ విద్యార్థి సేవాలాల్ మహారాజ్ జయంతిని ఫిబ్రవరి 15వ తేదీన అధికారికంగా సెలవు దినం ప్రకటించాలి అని డిమాండ్ చేశారు . అలాగే సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని హైదరాబాద్ నడిబొడ్డున ప్రతిష్టాపన చేయాలి, సేవాలాల్ మహారాజ్ బోధనలను పాఠ్యాంశాల్లో చేర్చాలని సేవాలాల్ నాయకులు డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని సేవాలాల్ సేన సేవాలాల్ విద్యార్థి సేన హన్మకొండ జిల్లా అధ్యక్షులు కునుసోతు మురళి నాయక్ మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన వరంగల్ జిల్లా అధ్యక్షులు మోహన్ నాయక్, సేవాలాల్ విద్యార్థి సేన వరంగల్ జిల్లా అధ్యక్షులు బానోతు సుమన్ నాయక్, హనుమకొండ ఆర్గనైజింగ్ సెక్రటరీ ధరావత్ అఖిల్ నాయక్, సేవాలాల్ సేన సెక్రటరీ నాయక్, హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు మురావత్ అంజి నాయక్, సేవాలాల్ విద్యార్థి సేన హన్మకొండ జిల్లా ఉపాధ్యక్షులు కునుసోతు ప్రవీణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.







## ఉపాధి హామీ పనులు ప్రారంభం

**భీమదేవరపల్లి: ఫిబ్రవరి 16(ప్రభాతవార్త)**



మండలంలోని గట్ల నర్సింగాపూర్ గ్రామంలో సోమవారం ఉపాధి హామీ పనుల ద్వారా చేపడుతున్న అభివృద్ధి పనులను సర్పంచ్ బొల్లంపల్లి అజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బోడిగే శ్రీనివాస్, వార్డు సభ్యులు ,ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## భీమదేవరపల్లి గ్రంధాలయానికి పుస్తకాల బహుకరణ

**భీమదేవరపల్లి: ఫిబ్రవరి 16 (ప్రభాతవార్త)**



సామాజిక మాధ్యమాల ద్వారా స్పందించిన సాహితీవేత్త భీమదేవరపల్లి గ్రంథాలయానికి సిద్దిపేటకు చెందిన గరిపెల్లి అశోక్ పుస్తకాలను బహుకరణ చేశారు. పుస్తకాన్ని దానం చేయండి భవిష్యత్తును నిర్మించండి అనే నినాదంతో ముందుకెళ్తున్నాడని తన మిత్రుడు అనంతులు సత్యనారాయణ ద్వారా గ్రంథాలయానికి తెలుగు సాహిత్యం, కథలు, నవలలకు సంబంధించిన పుస్తకాలను వితరణ చేయడం జరిగిందని భీమదేవరపల్లి గ్రామ సర్పంచ్ మాచర్ల కుమార్ స్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో కంకల సదానందం, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## అక్షర చిట్ ఫండ్ డైరెక్టర్ పేరాల శ్రీవిద్య అరెస్ట్ జైలుకు తరలింపు

**ప్రభాతవార్త సుబేదారి:**

అక్షర చిట్ ఫండ్ సంస్థ డైరెక్టర్ పేరాల శ్రీవిద్యను సుబేదార్ పోలీసులు బెంగళూరు విమానాశ్రయంలో అరెస్ట్ చేశారు. అక్షర చిట్ ఫండ్ సంస్థ డైరెక్టర్ పేరాల శ్రీవిద్యను హనుకొండ జిల్లా సుబేదారి పోలీసులు నిన్న రాత్రి బెంగళూరు విమానాశ్రయంలో అరెస్ట్ చేశారు. జడ్జి ముందు హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు. అక్షర చిట్ ఫండ్ సంస్థలో చిట్టీలు వేసిన వందలాది మంది భాదితులకు చిట్టి గడువు ముగిసిన కూడా యాజమాన్యం డబ్బులు



ఇవ్వకుండా మోసం చేయడంతో చాలా మంది బాధితులు సుబేదారి పోలీసు స్టేషన్ లో పిర్యాదు చేశారు. చిట్ ఫండ్ సంస్థ చైర్మన్ శ్రీనివాస్ రావు పై పలు కేసులు నమోదు చేసి, రెండు సార్లు జైలుకు కూడా పంపించారు. మరో రెండు కేసుల్లో శ్రీనివాసరావు, ఆయన భార్య శ్రీవిద్య నిందితులుగా ఉన్నారు. పోలీసులకు చిక్కకుండా తప్పించుకొని తిరుగుతున్నారు. శ్రీవిద్య అమెరికా నుంచి వస్తుండగా బెంగుళూరు ఎయిర్ పోర్ట్ లో అరెస్ట్ చేసి, హనుమకొండ జిల్లా జడ్జి ముందు హాజరుపరిచి నర్సంపేట జైలుకు తరలించునట్లు సుబేదారి ఇన్స్పెక్టర్ రంజిత్ తెలిపారు.

# వర్ధన్నపేట మున్సిపాలిటీ పై ఎగిరిన కాంగ్రెస్ జెండా

**మున్సిపాలిటీ చైర్మన్‌గా పాలకుర్తి సారంగపాణి.**

**ప్రభుత్వ సంక్షేమ పథకాలే ఈ విజయానికి నిదర్శనం**

**ఇప్పటివరకు రాజకీయాలు చేసినం ఇకనుండి అభివృద్ధి కార్యక్రమాలతో ముందుకు వెళతాం**

**ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు**

*వర్ధన్నపేట/ఫిబ్రవరి 16 ప్రభాత వార్త*



వరంగల్ జిల్లా వర్ధన్నపేట మున్సిపల్ పీఠంపై కాంగ్రెస్ జెండా ఎగిరింది. గత కొన్ని రోజులుగా కొనసాగుతున్న రాజకీయ ఉత్కంఠకు తెరదించుతూ, కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీని తన ఖాతాలో వేసుకుంది. ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు వ్యూహాత్మక అడుగులతో చైర్మన్, వైస్ చైర్మన్ పదవులను కాంగ్రెస్ దక్కించుకుంది. ముందుగా మున్సిపల్ కార్యాలయంలో ఎన్నికల అధికారి ఆర్డీఓ సుమా ఆధ్వర్యంలో వార్డు సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. అనంతరం నిర్వహించిన ఎన్నికల్లో మున్సిపల్ చైర్మన్ గా 8వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి పాలకుర్తి సారంగపాణి. వైస్ చైర్మన్గా 5వ వార్డు స్వతంత్ర అభ్యర్థి నేతావత్ శిభారాణిని కాంగ్రెస్ పార్టీకి చెందిన ఐదుగురు సభ్యులు, స్వతంత్ర అభ్యర్థి శిభారాణి మద్దతు, మరియు ఎమ్మెల్యే నాగరాజు ఎక్స్ అఫిషియో ఓటుతో కలిపి మొత్తం 7 ఓట్లతో కాంగ్రెస్ విజయం సాధించింది.

**అంబేద్కర్ సెంటర్ వరకు భారీ విజయోత్సవ ర్యాలీ**

గెలుపు అనంతరం ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు భారీ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్‌లను ఎమ్మెల్యే సన్మానించారు.

ప్రజల ఆశీస్సులు, కార్యకర్తల కష్టం తోనే ఈ విజయం సాధ్యమైందని ఎన్నికల హామీ మేరకు వర్ధన్నపేట పట్టణాన్ని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని అన్నారు వెన్నుపోటు రాజకీయాలను ప్రజలు తిరస్కరించి కాంగ్రెస్‌కు పట్టం కట్టారని ప్రతిపక్ష బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు మేము అధికార దుర్వినియోగం చేశామన్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవం అని అన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి, వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఆయూబ్, పట్టణ అధ్యక్షుడు





మైస సురేష్, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, మండల అధ్యక్షుడు ఎద్దు సత్యం, మహిళ అధ్యక్షురాలు అరుణ సాయికుమార్, యూత్ అధ్యక్షుడు పత్రి భాను పట్టణ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## 4వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**ఎఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు ఎన్ ఎ స్టాలిన్**

*వరంగల్ సిటి ఫిబ్రవరి16 ప్రభాతవార్త*

దేశంలో విద్యార్థుల సమస్యలపై నిరంతర ఉద్యమిస్తున్న ఏకైక విద్యార్థి సంఘం అని ఏఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడు స్టాలిన్ అన్నారు. సమస్యల సుడిగుండంలో కొట్టుమిట్టాడుతున్న విద్యారంగాన్ని కాపాడలేని నిస్సహాయక స్థితిలో పాలక వర్గాలున్నాయని, విద్య వ్యతిరేక విధానాలపై విద్యార్థులు ఉద్యమించాలని అన్నారు. ఫిబ్రవరి 18 నుండి 20 వరకు నిజామాబాద్ జిల్లా కేంద్రంలో జరిగే ఎఐఎస్ఎఫ్ 4వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఎఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు ఎన్ ఎ స్టాలిన్ పిలుపునిచ్చారు. సోమవారం వరంగల్ జిల్లా కేంద్రంలోని హెడ్ పోస్ట్ ఆఫీస్ జంక్షన్ లో ఎఐఎస్ఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఎఐఎస్ఎఫ్ 4వ రాష్ట్ర మహాసభల గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎన్ ఎ స్టాలిన్ మాట్లాడుతూ అందరికీ విద్య పేరుతో కొందరికే (కొనగలిగే వారికే)విద్యను పరిమితం చేసిన ఘనత మన పాలకులదని ఎద్దేవా చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించకుండా కొత్త సమస్యలను సృష్టిస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ నుండి ఇద్దరు కేంద్ర మంత్రులున్న తెలంగాణ విద్యార్థులకు కేంద్రం నుండి తీసుకు వచ్చిందేమీ లేదని మండిపడ్డారు. విద్యారంగంలో విదేశీ నిధులు విడుదలపై ఉప ముఖ్యమంత్రి ఇచ్చిన హామీకి కూడా గ్యారంటీ లేకపోవడం విద్యారంగంపై ప్రభుత్వ నిరక్ష ్య వైఖరికి నిదర్శనమని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై సుదీర్ఘంగా చర్చించి భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణ రూపొందించేందుకు ఈ మహాసభలు వేదిక కానున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ల్యాదల్ల శరత్ కుమార్, జిల్లా నాయకులు మేకల అభిరామ్, మాదరపు శ్రేయాస్, పోలబోయిన కార్తీక్, ఒగ్గు సాయికుమార్, ఇనుగాల రాజ్ కుమార్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.



## ఎంజిఎం గేట్ వద్ద తెగిపడిన విద్యుత్ తీగ

*వరంగల్ సిటి ఫిబ్రవరి16 ప్రభాతవార్త*

వరంగల్ ఎంజీఎం ఆసుపత్రి అత్యవసర విభాగం ప్రధాన గేటు వద్ద విద్యుత్ తీగ తెగిపడడం తో ఒక్కసారి గా గేట్ వద్ద ఆందోళన వాతావరణం నెలకొంది. సోమవారం సాయంత్రం వరంగల్ ఎంజిఎం ఆసుపత్రి ప్రధాన గేట్ వద్ద కరెంట్ తీగ తెగిపడడం తో చికిత్స సేవలు కోసం వచ్చిన పలువురు భయాందోళన కు గురైయ్యారు. అట్టి విషయం సోషల్ మీడియా లో వైరల్ కావడం తో అధికారులు అప్రమత్తం మయ్యారు. ఎంజిఎం గేట్ వద్ద విద్యుత్ తీగ తెగిపడడం అవాస్తవం అని విద్యుత్ అధికారులు తేల్చేశారు. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వరంగల్ ఎంజీఎం ఆసుపత్రి వద్ద విద్యుత్ తీగ తెగినదని వస్తున్న వార్త అవాస్తవమని ఎన్పీడీసియల్ డివిజనల్ ఇంజనీర్ మల్లికార్జున్ స్పష్టం చేశారు. ఆటోవాలా ఎంజిఎం హాస్పిటల్ రోడ్ గుండా వెళుతూ ఆటోలో ఇనుప సలాకులు ఉండి ఎల్ టి లైన్ కు తగిలి ఫీజు పోయిందని వివరించారు. వెంటనే అప్రమత్తమైన సిబ్బంది ఎల్ టి ఫ్యూజ్ వేయడం జరిగిందని తెలిపారు. దీనివలన ఎంజిఎం లో ఎటువంటి అంతరాయం జరగలేదని తెలియజేశారు.






## నత్రజని వాడకం పెరిగితే మొక్కజొన్నలో ఎండు తెగులు

*గీసుగొండ ప్రభాతవార్త .*

ఎండు తెగులు పంట దిగుబడిని తీవ్రంగా దెబ్బతీసే శిలీంద్ర సంబంధిత వ్యాధి. పూత పూసే సమయంలో గింజ పాలు పోసే దశలో యూరియాను అధిక మోతాదు లో వాడినా, నెలలో తగినంత తేమ లేకపోయినా ఈ తెగులు ఎక్కువగా కనిపిస్తుంది.

**ఈ తెగులు లక్షణాలు:**

మొక్క పైభాగం నుండి ఆకులు ఒక్కసారిగా పసుపు రంగులోకి మారి ఎండిపోతాయి. వ్యాధి సోకిన కాండాన్ని నిలువుగా చీల్చి చూస్తే, లోపల నల్లటి బొగ్గు పొడి లాంటి చుక్కలు కనిపిస్తాయి. అందుకే దీనిని "చార్‌కోల్ రాట్" అంటారు. కాండాన్ని నొక్కితే మెత్తగా అనిపిస్తుంది. గాలి వస్తే మొక్కలు విరిగి పడిపోతాయి. వేర్లు కూడా నల్లగా మారి కుళ్లిపోతాయి, అందువమ్మొక్కకు భూమి నుండి నీరు, పోషకాలు అందవు. గింజలు పాలు పోసుకునే దశలో ఈ తెగులు వస్తే, కంకిలోని గింజలు గట్టిపడకుండా మెత్తగా ఉండి, గింజ సైజు తగ్గిపోతుంది.

**దీని నివారణకుపాటించాల్సిన ముఖ్యమైన జాగ్రత్తలు:**

విత్తన శుద్ధి: కిలో విత్తనానికి కార్బండిజం (2.5 గ్రా.) లేదా థైరామ్ (3 గ్రా.) కలిపి విత్తన శుద్ధి చేయాలి. లేదా జీవనియంత్రణ కారకమైన ట్రైకోడెర్మా విరిడి ని 10 గ్రాములు ఒక కిలో విత్తనానికి పట్టించాలి. సరైన సమయంలో విత్తడం వల్ల పంట కీలక దశల్లో అధిక వేడిని తప్పించుకోవచ్చు. మీ ప్రాంతానికి తగిన, తెగులును తట్టుకునే హైబ్రిడ్ రకాలను ఎంచుకోవడం ఉత్తమం.

**పంట మార్పిడి:** వరుసగా మొక్కజొన్న వేయకుండా, వేరుశనగ లేదా పప్పుధాన్యాల వంటి పంటలతో పంట మార్పిడి చేయాలి. నత్రజని ఎరువులు మరీ ఎక్కువగా వాడకూడదు. పొటాష్ ఎరువును తగిన మోతాదులో వాడితే మొక్కకు రోగనిరోధక శక్తి పెరుగుతుంది. పూత దశ , గింజ అయ్యే దశలో పొలంలో తేమ తగ్గకుండా చూసుకోవాలి. నీటి ఎద్దడి ఉంటే తెగులు వేగంగా వ్యాపిస్తుంది.

**పూత దశలో ఉన్నప్పుడు వ్యాధి వ్యాప్తిని అరికట్టడానికి:**

కాపర్ ఆక్సిక్లోరైడ్ (3 గ్రా.) + స్ట్రెప్టోసైక్లిన్ (0.1 గ్రా.) ఒక లీటరు నీటికి కలిపి మొక్క మొదళ్లు బాగా తడిచేలా పోయాలి. ఇలా చేయడం వల్ల భూమిలో ఉన్న శిలీంద్రం పక్కన ఉన్న ఆరోగ్యకరమైన మొక్కలకు వ్యాపించకుండా ఉంటుంది.

**పొటాష్ ఎరువు వేయడం**

పూత దశలో మొక్కకు రోగ నిరోధక శక్తి పెరగడానికి బాగా ఉపయోగపడుతుంది. ఎకరాకు 2025 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ ఎరువును వేయండి. ఇది కాండం గట్టిపడటానికి , గింజ పాలు పోసుకోవడానికి సహాయపడుతుంది. ఒకవేళ స్ప్రే చెయ్యాలనుకుంటే 00 50 (ని లీటరు నీటికి 10 గ్రాములు కలిపి పిచికారీ చేసుకోవచ్చు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో నత్రజని (యూరియా) ఎరువును అస్సలు వేయవద్దు. ఇది కాండాన్ని మెత్తబరిచి తెగులు వేగాన్ని పెంచుతుంది. విత్తే ముందు ఎకరానికి 2 కిలోల ట్రైకోడెర్మా విరిడిని 100 కిలోల పశువుల ఎరువుతో కలిపి భూమిలో వేయండి. ఇది అన్ని రకాల కుళ్ళు తెగుళ్లను అద్భుతంగా నివారిస్తుంది. గీసుగొండ వ్యవసాయ శాఖ కార్యాలయంలో బి.సి.ల్యాబ్, వరంగల్ వారి నాణ్యమైన, నమ్మదగిన ట్రైకోడెర్మా విరిడి అందుబాటులో వుంది. దానిని వాడుకోవచ్చు. 2. స్ప్రే చేయాలనుకుంటే 1 లీటరు నీటికి 10 గ్రాముల పొడిని కలిపి మొక్క కాండం భూమి పైన ఉన్న మొదటి 12 అడుగుల భాగం బాగా తడిచేలా ఎండలో కాకుండా, సాయంత్రం వేళల్లో పిచికారీ చేయండి. ఎందుకంటే ట్రైకోడెర్మా ఎండ తీవ్రతకు చనిపోయే అవకాశం ఉంటుంది. ట్రైకోడెర్మా పొడిని నేరుగా వాడే కంటే, ఒక రోజంతా బెల్లం నీటిలో నానబెట్టి (సుమారు 200 గ్రాముల బెల్లం ఒక బకెట్ నీటిలో కలిపి అందులో ట్రైకోడెర్మా వేసి) మరుసటి రోజు వాడితే, ఆ శిలీంద్రం సంఖ్య పెరిగి ఇంకా బాగా పనిచేస్తుంది అని గీసుగొండ మండల అధికారి "పి. హరి ప్రసాద్ బాబు" తెలియచేశారు.



# శివనామ స్మరణతో పులకించిన సిద్దులగుట్ట

- చివరిరోజు వైభవంగా అగ్నిగుండాలు
- నిప్పుల్లో నడిచి భక్తిచాటుకున్న ప్రజలు
- గెలుపు ఆశీర్వాదంతో ముగిసిన బ్రహ్మోత్సవాలు
- సిద్దేశ్వరుడిని దర్శించుకున్న వేలాదిమంది భక్తులు

**బచ్చన్నపేట, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :**

హరహర మహాదేవ.. శంభో శంకర అంటూ భక్తులు ఆలపించిన శివనామస్మరణతో కొడవటూరు సిద్దులగుట్ట పులకించింది. రాష్ట్రంలోని ప్రముఖ శైవక్షేత్రాల్లో ఒకటైన సిద్దేశ్వరాలయంలో నాలుగు రోజులుగా జరిగిన స్వామివారి బ్రహ్మోత్సవాలు సోమవారం తెల్లవారుజామున అగ్నిగుండ ప్రవేశం, గెలుపు





ఆశీర్వాదంతో ఘనంగా ముగిశాయి. ఆదివారం అర్ధరాత్రి వేలాదిమంది భక్తులమధ్య లింగోద్భావ పూజ నిర్వహించారు. శనివారం తెల్లవారుజామున అత్యంత భక్తిశ్రద్దలతో నిర్వహించిన అగ్నిగుండ ప్రవేశ కార్యక్రమానికి భక్తులు వేలాదిగా తరలిరావడంతో సిద్దులగుట్ట జనసంద్రమైంది. ప్రధాన పూజారి ఓంనమః శివాయ ఆధ్వర్యంలో ఉదయం 5గంటలకు అష్టదిక్పాలక బలిహరణ, అగ్నిపూజ, బలిపూజ నిర్వహించడంతో పాటు అర్చనలు, అభిషేకాలు చేశారు. మొదటగా ఓం నమః శివాయ సహచర పూజారులతో కలిసి అగ్నిగుండాల వరకు చేరుకుని హరహర మహాదేవ.. శంభో శంకర అంటూ నిప్పులపై నడిచారు. అనంతరం భక్తులుసైతం నిప్పులపై నడిచి భక్తిభావాన్ని చాటారు.

**- లోకక్షేమానికే శివపార్వతుల కళ్యాణం..:**

సమస్త ప్రాణులు ఆదిదంపతుల స్వరూపమేనని, సర్వం జగత్తుకు తల్లీతండ్రులు అయిన పార్వతీపరమేశ్వరుల కళ్యాణం కోసం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు కళ్యాణం కనులారాచూసి తరించడం వలన స్వామి వారికృపకు ఎంతో పాత్రులయ్యారన్నారు. ఓంనమశ్శివాయ ఓంకారం శబ్దంలోనే పంచభూతాలు ఇమిడి ఉన్నాయన్నారు. పరమేశ్వరుడు కాలస్వరూపుడని, నిరాకారుడు. నిర్మలమైన హృదయంతో నిరాడంబరంగా ఉండేవారే పరమేశ్వరుడన్నారు. శివ అంటే మంగళస్వరూపుడని, పార్వతీదేవి ప్రకృతి అని, లోకంలోని చరాచర జీవుల క్షేమంకోసమే ఈ చరాచర సృష్టికి కారణభూతుడైన ఆది దంపతుల కళ్యాణం కనులారా వీక్షించిన వారి కుటుంబ జీవితాలు ధన్యము అవుతాయని ఆదిదంపతుల కరుణాకటాక్షాల వల్ల మోక్షం కలుగుతాయి అన్నారు. సోమవారం తెల్లవారుజామున అగ్నిగుండాల ప్రవేశం, తదుపరి భద్రకాళీ వీరభద్రేశ్వరస్వామి ఆహ్వానం ఉదయం నాలుగు గంటలకు బియ్యం సుంకుపూజలు, లింగోద్భవకాలం పూజలు, అగ్ని గుండాల



ప్రజ్వలన, అగ్నిగుండాలలో నడిచి అర్చకులు, తదుపరి భక్తులు తమ భక్తిభావాన్ని చాటుకున్నారు. అనంతరం వీరభద్రుడి పూజలు జరిగాయి.

**- ముగిసిన మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు..:**

సిద్దేశ్వర ఆలయం శివరాత్రి బ్రహ్మోత్సవాలు నాలుగు రోజులపాటు భక్తి శ్రద్దలతో ఎంతో వైభవంగా జరిగాయి. రాత్రి శివకళ్యాణం మహోత్సవంలో వేలాదిమంది భక్తజనులతో కళ్యాణమును కనులారా వీక్షించారు. శివ నామస్మరణ హరహర మహాదేవ శంభో శంకర, ఓం నమశివాయం అంటూ సిద్దేశ్వరస్వామికి భక్తులనినాదాలతో సిద్దులగుట్ట మారు మోగింది. స్వయంభూ సిద్దేశ్వరునికి మొక్కులు చెల్లించుకున్న వివిధ ప్రాంతాల ప్రజలతో ఆలయ ప్రాంగణం కిటకిట లాడింది. ముఖ్యఅతిథులుగా ఆహ్వానం మేరకు బ్రహ్మోత్సవాలకు ప్రభుత్వవిప్ బీర్ల అయిలయ్య, జనగామ డిసిసి అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి, సిఐ అబ్బయ్య నేతృత్వంలో పోలీస్అధికారులు, బచ్చన్నపేట, నర్మేట, తరిగొప్పుల, ఎస్ఐలు, 50మంది పోలీస్ సిబ్బంది, విద్యుత్‌శాఖ, ఆరోగ్యశాఖ, పలువురు హాజరై సిద్దేశ్వరస్వామి కృపకుపాత్రులై మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి చిందంవంశీ, ఆలయ ప్రధాన పూజారి ఓం నమః శివాయ,



సర్పంచ్ నీలకవిత మురళి, మాజీ ధర్మకర్త బీంరెడ్డి మల్లారెడ్డి దంపతులు, ఆలయ కమిటీమాజీ చైర్మన్ ఆముదాల మల్లారెడ్డి, చేర్యాల వ్యవసాయ మార్కెటింగ్ చైర్మన్ నల్లనాగుల వెంకటాచారి, సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు గంగం సతీష్‌రెడ్డి, అధ్యక్ష కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నూకల బాల్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి నీల శైలజ రమేష్, అర్చకులు సదాశివుడు, మహాశివుడు, ఆలయ



జూనియర్ అధికారులు శ్రీనివాస్, లక్ష్మీకాంత్ రెడ్డి, సిబ్బంది బాను ప్రకాష్ రెడ్డి, మాజీ ఆలయ కమిటీ సభ్యులు నిమ్మ కరుణాకర్ రెడ్డి, వివిధ ప్రాంతాల భక్తులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధికి సమిష్టిగా కృషిచేద్దాం - సర్పంచ్ బొల్లం ఉమారాణి రాజీవ్

**రఘునాథపల్లి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :**

రఘునాథపల్లి మండలకేంద్రమైన రఘునాథపల్లి గ్రామాభివృద్ధికి సమిష్టిగా కృషిచేద్దామని సర్పంచ్ బొల్లం ఉమారాణి రాజీవ్ అన్నారు. సోమవారం కమ్యునిటీహాల్‌వద్ద సర్పంచ్ అధ్యక్షతన మొదటి గ్రామసభ నిర్వహించారు. ఈసందర్భంగా సర్పంచ్ ఉమారాణి రాజీవ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలందరికీ సమిష్టి కృషితో గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందామన్నారు. గ్రామ అవసరాలను, ప్రజా సంక్షేమాలను గ్రామసభలో చర్చించారు. త్వరలోనే గ్రామంలో అన్నిపనులను పూర్తి



చేయనున్నట్లు వారు తెలిపారు. గ్రామ అభివృద్ధి ధ్యేయంగా ప్రతీఒక్కరు పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ద్యావర యాకయ్య, వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుతో తొలగిన ఇక్కట్లు

**నడిగూడెం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :**

మండలంలోని చెన్నకేశవపురం గ్రామంలో అధిక లోడ్ కారణంగా 25 కే.వి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కాలిపోయింది. దీంతో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడి ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. సర్పంచ్ గోసుల రాజేష్ విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లి వెంటనే కొత్త ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయించి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించేలా చర్యలు తీసుకున్నారు. దీంతో ప్రజల ఇబ్బందులు తొలగాయి. వెంటనే స్పందించిన విద్యుత్ శాఖ అధికారులకు సర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు.



# జనగామ వార్త



## నూతన పాలకవర్గంచే ప్రమాణ స్వీకారోత్సవం

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ మున్సిపాలిటీ కార్యాలయాల్లో నూతన పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారణ కార్యక్రమాన్ని సోమవారం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగాజనగామ, స్టేషన్‌ఘనపూర్ మున్సిపల్ ఎన్నికల్లో గెలుపొందిన నూతన పాలకవర్గ సభ్యులచే జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ ప్రిసైడింగ్ ఆఫీసర్‌లు, రెవెన్యూ డివిజనల్ అధికారులు గోపీరామ్, డిఎస్.వెంకన్న ప్రమాణ స్వీకారం చేయించారు.ముందుగా ఉదయం 11గంటలకు మున్సిపల్ ఎన్నికల్లో గెలుపొందిన సభ్యులచే ఎన్నికల నియమ నిబంధనలకు అనుగుణంగా ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం మధ్యాహ్నం 12.30గంటలకు నిర్వహించిన మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్‌చైర్ పర్సన్ ఎన్నిక నిర్వహించగా స్టేషన్‌ఘనపూర్ మున్సిపాలిటీకి సంబంధించి చైర్మన్‌గా తాటికొండ వినయ్‌కుమార్‌ను గుర్రం హరినాథ్ ప్రతిపాదించగా బొల్లు లక్ష్మీ బలపరిచారు. అలాగే వైస్ చైర్‌పర్సన్‌గా రాజమ్మ, నీల ను పొన్నరవి ప్రతిపాదించగా అంగడి రజిత బలపరిచారు.ఈ ఇద్దరిని ఎన్నికల నియమ నిబంధనల ప్రకారం మెజార్టీ సభ్యులు ఎంచుకున్నారు.అనంతరం వారిని చైర్మన్, వైస్ చైర్పర్సన్‌గా స్టేషన్‌ఘనపూర్ ప్రిసైడింగ్ అధికారి, రెవెన్యూ డివిజనల్ అధికారి డిఎస్ వెంకన్న ప్రమాణ స్వీకారం చేయించిన అనంతరం సంబంధిత ధ్రువపత్రాలను వారికి అందించారు. కాగా, జనగామ మున్సిపాలిటీకి సంబంధించి చైర్‌పర్సన్, వైస్ చైర్పర్సన్ ఎన్నిక నిర్వహణకు అనుకూల పరిస్థితులు లేకపోవడంతో ప్రిసైడింగ్ అధికారి, రెవెన్యూ డివిజనల్ అధికారి గోపీరామ్ ఎన్నికను 17వ తేదీకి వాయిదా వేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్‌లు, తహసీల్దార్‌లు తదితరులు పాల్గొన్నారు.

## జనగామ మున్సిపల్ కార్యాలయ పరిసరాల్లో నిషేధాజ్ఞలు - వరంగల్ సీపీ సన్‌ప్రీత్ సింగ్

**జనగామ టౌన్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :**




మున్సిపల్ చైర్ పర్సన్ ఎంపిక నేపథ్యంలో జనగామ మున్సిపల్ కార్యాలయం వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేసినట్లు వరంగల్ సీపీ సన్‌ప్రీత్ సింగ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా మున్సిపల్‌కేంద్రాలకు 200మీటర్ల పరిధిలో బీఎన్ఎస్ 163ప్రకారం నిషేధాజ్ఞలు విధిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. నేడు (మంగళవారం) ఉదయం 6గంటల నుంచి ఎల్లుండి ఉదయం 6గంటల వరకు ఇవి అమలులో ఉంటాయని, ఐదుగురు అంతకంటే ఎక్కువ మంది గుమిగూడటం నేరమని సీపీ హెచ్చరించారు.

## పెరిగిన ఉష్ణోగ్రతలు

**నడిగూడెం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త :**

గత రెండు మూడు రోజులుగా పగటి ఉష్ణోగ్రతలు పెరిగాయి. రాత్రి వేళల్లో కొంతమేరకు చలిగా ఉన్నప్పటికీ మధ్యాహ్న సమయంలో పగటి ఉష్ణోగ్రతలు పెరిగాయి. జిల్లావ్యాప్తంగా 35 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. విద్యుత్ వాడకం పెరిగింది. చలి నీళ్లతో స్నానం చేస్తున్నారు. హీటర్లకు పని తగ్గింది. ఉదయం 9 గంటల తర్వాత ఫ్యాన్లు వాడటం ప్రారంభించారు. దీంతో విద్యుత్ వినియోగం పెరిగింది. మహాశివరాత్రి కూడా ఈనెల 15తో పూర్తయింది. శివరాత్రి తరువాత చలి తగ్గి ఉష్ణోగ్రతలు పెరుగుతాయి. ఈ క్రమంలోనే మహాశివరాత్రి కి ముందు రెండు రోజుల నుండి ఉష్ణోగ్రతలు పెరుగుతూ వస్తున్నాయి. ఈ నేపథ్యంలో గ్రామాల్లో తాగునీటి సమస్య ఏర్పడకుండా నీటి సంరక్షణ చర్యలను చేపడుతున్నారు. ముందస్తు ప్రణాళికతో నీటి సమస్యను అధిగమించేందుకు అధికారులు కృషి చేస్తున్నారు. ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో భూగర్భ నీటిమట్టం కూడా తగ్గుతుంది. దీంతో తాగునీటి సమస్య ఏర్పడకుండా చర్యలు తీసుకుంటున్నారు. ఇక రోజు రోజుకు ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం కనిపిస్తుంది.

# నర్సంపేట మున్సిపాలిటిలో కొలువుదీరిన నూతన పాలకవర్గం

**-చైర్మన్‌గా పెండెం లక్ష్మిరామానంద్**

**-వైస్‌చైర్మన్‌గా గందం నరేందర్**

నర్సంపేట, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

నర్సంపేట మున్సిపాలిటిలో నూతన పాలకవర్గం సోమవారం కొలువుదీరింది. మున్సిపల్ ఎన్నికల్లో మొత్తం 30 వార్డులకు గాను 21 అధికార కాంగ్రెస్ పార్టీ గెలుచుకోగా ఆరు వార్డులు బీఆర్‌ఎస్, ఒక్కో చోట బిజెపి, సిపిఎం, ఇండిపెండెంట్ అభ్యర్థులు గెలుపొందారు. కాగా ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు చైర్మన్, వైస్ చైర్మన్ పాలకవర్గం ప్రమాణస్వీకార కార్యక్రమం చేపట్టారు. జిల్లా కలెక్టర్ సత్యశారద ఆదేశాలతో తగిన ఏర్పాట్లు చేపట్టారు. మున్సిపల్ కమీషనర్ కార్యాయలంలో ఎన్నికల నిర్వాహణ అధికారి, ఆర్డీవో పోలం ఉమారాణి ఆధ్వర్యంలో కమీషనర్ భాస్కర్ సుదీర్‌కుమార్ సమక్షంలో ప్రమాణస్వీకారం నిర్వహించారు.

**–చైర్మన్‌గా పెండెం లక్ష్మిరామానంద్....**





కాగా మున్సిపల్ కమీషన్ చట్టం ప్రకారం నర్సంపేటలో చైర్ పర్సన్ వైస్ చైర్‌పర్సన్‌ల ఎన్నికల ఏకగ్రీవంగా నిర్వహించారు. చైర్‌పర్సన్‌గా 25వ కౌన్సిలర్ పెండెం లక్ష్మిరామానంద్ ఎన్నికయ్యారు. అలాగే వైస్ చైర్ పర్సన్‌గా 7వ వార్డు కౌన్సిలర్ గందం నరేందర్ ఎన్నికయ్యారు. వారితో పాటు మిగతా కౌన్సిలర్లను అధికారులు ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం వారు తమ బాధ్యతలు స్వీకరించారు. కాగా ఈ ఎన్నిక సందర్భంగా ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు నిర్వహించారు. ఈ ఎన్నికల కార్యక్రమంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు. కాగా నర్సంపేట మున్సిపాలిటీలో ఎన్నికల నాటి నుండి ప్రమాణస్వీకారం పూర్తయ్యేంత వరకు ప్రశాంతంగా జరగడంతో అధికారులు ఊపిరిపీల్చుకున్నారు.

**–పట్టణాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తాం: నూతన చైర్ పర్సన్**

నర్సంపేట పట్టణాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తామని మున్సిపాలిటీ నూతన చైర్‌పర్సన్ పెండెం లక్ష్మిరామానంద్ అన్నారు. ప్రమాణస్వీకారం బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆమె మాట్లాడుతూ పారిశుద్ధ్య నిర్వాహణ త్రాగునీటి సమస్యను పరిష్కరిస్తామన్నారు. అలాగే మౌళిక సదుపాయాలు కల్పిస్తూ నర్సంపేటను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామన్నారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారం ప్రోత్సాహంతో ముందుకు వెళతామన్నారు.




# అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణం

నర్సంపేట, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయ ప్రాంగణంలో ఆలయ సేవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరి కొండ మాధవ శంకర్ ఆధ్వర్యంలో ఆలయంలో అర్చకులచే శివపార్వతుల కళ్యాణ అభిషేక మహోత్సవాలు వైభవంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శివరాత్రి వేడుకలు ఘనంగా అభిషేకాలతో వారి కోరికలు కోరుకుంటూ ఉపవాసా నిద్ర జాగారం చేయగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మాట్లాడుతూ ఆలయంలో సాయంత్రం 7:30 కి శివపార్వతుల కళ్యాణ మహోత్సవం పంచలోహ విగ్రహాలు వచ్చే మండపంలో అలంకరించగా అర్చకులు కూడా రామకృష్ణ పవన్ ఆచార్యుల పూజా విధానంలో



శివపార్వతుల కళ్యాణం వైభవంగా భక్తులకు చూపించగా మహోత్సవ విశిష్టత వివరణ వివరిస్తూ అందు శివరాత్రి అనగా శివుడు ఉద్భవించినటువంటి ధర్మం మహా పవిత్రమైన సమయం ఇట్టి వేళలో శివరాత్రుల సమయం సూర్యుడు ఉదయించినప్పటి నుండి మరుసటి రోజు ఉదయించే వరకు జాగరణ ఉపవాసం ఉంటూ శివపారుద్ర కళ్యాణం లో ఏర్పాట్లు గాని పాల్గొనడం గాని సేవా రూపంలో ధన రూపంలో భక్త ప్రియుడిగా చేసినటువంటి కార్యక్రమాలలో గొప్ప పుణ్యాలు పొంది జన్మజన్మల పాపాలు పునరుద్ధరణ గావింపబడతాయని వేద శాస్త్రాలు గోషిస్తున్నట్టు వివరించగా చైర్మన్ కమిటీ బృందం అర్చకులకి శాలువా పుష్పాలతో సన్మానించి భక్తులకు ప్రసాద వితరణ చేయగా ఆశీర్వాదం పొందారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ శింగికొండ మాధవ శంకర్, అధ్యక్షులు సైఫా సురేష్, ప్రధాన కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి, కోశాధికారి దొడ్డ రవీందర్, మాదారాపు చంద్రశేఖరం, ఇరుకుల్ల వీరలింగం, బండరుపల్లి చెంచారావు, దొడ్డ వేణు, మలయాళ రాజు, గురుస్వాములు అర్చకులు ఆలయ కమిటీ బృందం మేనేజర్ దేశ్ రాము, భక్తులు పలు గ్రామాల నుండి అధిక సంఖ్యలో పాల్గొని శివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

# ప్రకృతి రక్షణపై ప్రతి ఒక్కరు ప్రత్యేక దృష్టి సారించాలి

**-ప్రజా శాస్త్రవేత్త రమేష్**

నర్సంపేట, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

ప్రకృతి రక్షణపై ప్రతి ఒక్కరు ప్రత్యేక దృష్టి సారించాలని ప్రజా శాస్త్రవేత్త రమేష్ అన్నారు. ఫిబ్రవరి 27న సోమశిల లో ప్రకృతిని వైజ్ఞానిక దృక్పథాన్ని రాజ్యాంగాన్ని కాపాడుకుందాం అనే నినాదాలతో ప్రకృతి వైజ్ఞానిక యాత్రను విజ్ఞాన దర్శిని, ది నెహ్రూ సెంటర్, నేచర్ ఫౌండేషన్ సంస్థలు ప్రారంభించిన ఈ యాత్ర సోమవారం నర్సంపేటకు చేరుకుంది. తెలంగాణ గిరిజన గురుకుల కళాశాలలో నర్సంపేట సమీపంలో గల విద్యా భారతి పాఠశాల లో అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ ప్రకృతి కవి రచయిత కాలోజీ నారాయణరావు అవార్డు గ్రహీత




జయరాజు మాట్లాడుతూ ప్రకృతిని కాపాడుకోవాలని, ప్లాస్టిక్ ను వీలైనంతవరకు నిషేధించాలని, ముఖ్యంగా తినుపదార్థాల చోట పూర్తిగా నిషేధించాలని, అలాగే ఎక్కువగా చెట్లు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. విజ్ఞన దర్శిని ఛాతి అధ్యక్షులు టీ. రమేష్ మాట్లాడుతూ మన ఆదివాసి గిరిజనులు మొదటి శాస్త్రవేత్తలుగా సమాజానికి ఎన్నో విలువైన వస్తువులు అందించారని, శబ్ద ప్రాధాన్యం గల వాయిద్యాలు ఎన్నో తయారు చేశారని కాబట్టి పిల్లలు వైజ్ఞానిక దృక్పథం కలిగి ప్రశ్నించే తత్వం ప్రతి ఒక్కరు కలిగి ఉండి దేనిని గుడ్డిగా నమ్మకూడదని, శాస్త్ర సంబంధ విషయాలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్ మాట్లాడుతూ ప్రకృతితో సైన్స్ ను మిళితం చేస్తూ మన జీవనం పయనించాలని, మంచి ఏదో చెడు ఏదో అనే విచక్షణలతో ఆలోచించి ప్రతి పని చేయాలని అందరూ జ్ఞానాన్ని సంపాదించి జీవితంలో గొప్పగా ఎదగాలని విద్యార్థులను చైతన్యం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సంగీత్ సాగర్, వైస్ ప్రిన్సిపల్ రవీందర్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డును ప్రారంభించిన గ్రామ సర్పంచ్

దుగ్గొండి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

దుగ్గొండి గ్రామంలో సీసీ రోడ్డు పనులను సోమవారం గ్రామసర్పంచ్ కొలుగూరి సుజాత ప్రారంభించారు. సుమంత్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఓలిగే నర్సింగరావు హాజరయ్యారు. ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల నుండి 10 లక్షల సీసీ రోడ్లు ప్రారంభించారు. గ్రామంలో అన్ని వాడలో సిసి రోడ్లు వేసేందుకు కృషి చేస్తానని తెలియజేశారు. మట్టి రోడ్లు ఉండకుండా అన్ని సిసి రోడ్లతో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి పోదుల నరేష్, శివాజీ నగర్ సర్పంచ్ సుకిన నాగరాజు, 5 6 వార్డు మెంబర్లు మట్టవాడ శివకన్య పవన్, మట్టవాడ రాజయ్య, కాంగ్రెస్ నాయకులు గాండ్ల ప్రతిష్, శ్రావణ్ కొలువురి ప్రశాంత్, రంభీష మురళి, జాన్ బాబు, మందా అశోక్, మహేందర్, రజినీకాంత్, ప్రవీణ, అనిల్, సెక్రటరీ కరోబార్ గ్రామ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నవ జన యూత్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు



ఖానాపురం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

గ్రామంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా నవజన యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో వాలీబాల్, షటిల్, క్యారంబోర్డ్ ఆటలపోటీలు నిర్వహించారు. ఈ పోటీలో విజయం సాధించిన విజేతలకు గ్రామ సర్పంచ్ ఆబోతు శ్రీలత అశోక్ యాదవ్ బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో బోదాస్ ఐలయ్య, గోవిందు, కుమారస్వామి, రమేష్, బొంతు శీను, ఓర్సు సంపత్, దున్నపోతుల సాయిలు ఎల్ల స్వామి వరికుప్పల వెంకన్న, యూత్ అధ్యక్షులు దున్నపోతుల వంశీ, కార్యదర్శి శివరాత్రి వంశీ, ఉపాధ్యక్షులు ఆలకుంట గణేష్, యూత్ కమిటీ సభ్యులు, క్రీడాకారులు, గ్రామస్తులు, మహుళలు, గ్రామంలోని అన్ని నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థిని సన్మానించిన సర్పంచ్



ఖానాపురం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ యూనివర్సిటీలో గోల్డ్ మెడల్ సాధించిన ఖానాపురం గ్రామానికి చెందిన కట్ల సౌమ్యను ఖానాపురం సర్పంచ్ దాసరి రమేష్ సోమవారం సన్మానించారు. ఖానాపూర్ మండల కేంద్రానికి చెందిన కట్ల సుదర్శన్ రెడ్డి కృష్ణవేణి దంపతుల కుమార్తె కట్ల సౌమ్య ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీలో ఎమ్మెస్సీ (కీటక శాస్త్రం) లో అత్యంత ప్రతిభ కనబరిచి యూనివర్సిటీ స్నాతకోత్సవంలో గోల్డ్ మెడల్, పట్టా సాధించి స్వగ్రామానికి రాగా ఖానాపురం గ్రామ సర్పంచ్ దాసరి రమేష్ ఆధ్వర్యంలో వార్డు సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు గోల్డ్ మెడల్ సాధించిన సౌమ్య ఇంటికి వెళ్లి మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సౌమ్య ను శాలువతో సత్కరించారు. మున్ముందు కూడా విద్యారంగంలో ఉన్నత శిఖరాలకు వెళ్లి గ్రామం పేరు నిలబెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గుండ్లపల్లి విజయ్, కామిశెట్టి లక్ష్మి సుధీర్, బిఆర్ఎస్ గ్రామపార్టీ అధ్యక్షులు మచ్చిక అశోక్, నాయకులు కుంచారపు వెంకట్ రెడ్డి, డెంకల వెంకటేశ్వర్లు, రాగం సతీష్, భూషణబోయిన శ్రావణ్, మర్రి రామస్వామి, వడ్డే రాజశేఖర్, సామ మల్లారెడ్డి, కందుల సాంబయ్య, బుడిగె రాంబాబు, తూనం నాగరాజు, కాసోజు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ

చెన్నారావుపేట, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త



చెన్నారావుపేటలో మృతుని కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. గ్రామానికి చెందిన సలేంద్ర బాగయ్యాచారి అనే వృద్ధుడు కొద్ది రోజులుగా అనారోగ్యానికి గురై ఆదివారం సాయంత్రం మృతిచెందారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాదారపు ప్రతాప్‌రెడ్డి, ఉపసర్పంచ్ దొంతి శ్రీనివాస్‌గౌడ్‌లు అక్కడికి చేరుకొని మృతదేహంపై పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట మార్కెట్ డైరెక్టర్ కోరె కుమారస్వామి, నాయకులు తాళ్లపెల్లి నర్సయ్యగౌడ్, కుండె కుమారస్వామి, బొంత శ్రీను, తోట రాము, గుగులోతు రవి, హంస భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# టేకుమట్లలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలి

**టేకుమట్ల ఫిబ్రవరి 16 ప్రభాతవార్త=**

టేకుమట్ల మండల కేంద్రంలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలని. సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం టేకుమట్ల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. టేకుమట్ల, చిట్యాల, మొగుళ్లపల్లి మండలాల్లో అగ్నిమాపక కేంద్రం లేకపోవడం వల్ల రైతులు, ప్రజలు, వ్యాపార వాణిజ్య వర్గాలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఏదైనా అగ్ని ప్రమాదం సంభవిస్తే భూపాలపల్లి జిల్లా కేంద్రం నుండి అగ్నిమాపక కేంద్రం ఈ మూడు మండలాలకు చేరుకోవడం ఆలస్యం అవుతుందని, తద్వారా ధన, ప్రాణ నష్టం సంభవిస్తుందన్నారు. ఆదివారం రోజున రాఘవరెడ్డి పేట గ్రామానికి చెందిన డైరీ ఫామ్ రైతు మారం కిరణ్ గడ్డి కట్టలు ప్రమాదవశాత్తు నిప్పు అంటుకోగా భూపాలపల్లి అగ్నిమాపక కేంద్రానికి ఫోన్ చేయగా. గ్రామానికి



చేరుకునేసరికి గడ్డి కట్టలు అగ్నికి ఆహుతి అయ్యాయని ఆయన అన్నారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి టేకుమట్ల మండల కేంద్రంలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి అంబాల అశ్వద్ధామ తదితరులు పాల్గొన్నారు.

# భూపాలపల్లి మున్సిపల్ చైర్మన్‌గా బుర్ర కోంరయ్య

=వైస్ చైర్మన్‌గా అంబాల శ్రీనివాస్

=ప్రమాణ స్వీకారం చేసిన కౌన్సిలర్‌లు

=ఓటింగ్‌ను బైకాట్ చేసిన బిఆర్ఎస్ కౌన్సిలర్‌లు

=పట్టణంలో భారీ ర్యాలీ





**భూపాలపల్లి, ఫిబ్రవరి16, ప్రభాతవార్త** భూపాలపల్లి మున్సిపల్ పాలకవర్గం సోమవారం కొలువుదీరింది. 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపద్యంలో ఎన్నికైన కౌన్సిలర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం చైర్మన్‌గా 2వ వార్డు కౌన్సిలర్ బుర్ర కోంరయ్య, వైస్ చైర్మన్‌గా 15వ వార్డు కౌన్సిలర్ అంబాల శ్రీనివాస్‌ను కౌన్సిలర్‌లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రమాణ స్వీకార అనంతరం బిఆర్ఎస్‌కు చెందిన 10 మంది కౌన్సిలర్‌లు బహిష్కరించి వెళ్లిపోయారు. అనంతరం జరిగిన కార్యక్రమంకు జిల్లా ఎన్నికల అధికారి రాహుల్‌శర్మ, సాధారణ ఎన్నికల పరిశీలకులు ఫణీంద్రరెడ్డి ఐడిఓసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వెబ్ కాస్టింగ్ ద్వారా పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర సత్యనారాయణరావు, జిల్లా అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఈడిఎం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలో జరిగిన ఎన్నికల్లో కాంగ్రేస్ 16, సీపీఐ ఒకరు, ఇండిపెండెంట్ ఒకరు, బీజేపీ ఇద్దరు, బిఆర్ఎస్ 10 మంది కౌన్సిలర్‌లు ఎన్నికయ్యారు. సోమవారం జరిగిన ప్రమాణ స్వీకారం సందర్భంగా చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. అనంతరం కాంగ్రేస్ పార్టీ ఆద్వర్యంలో పట్టణంలో భారీ నిర్వహించారు. అంతకుముందు పదవి స్వీకారం చేసిన చైర్మన్, వైస్ చైర్మన్‌లు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేయటం జరిగింది. ఈ సందర్భంగా ఎంఎల్ఎ గండ్ర సత్యనారాయణరావు మాట్లాడుతూ ఈ ఎన్నిక కాంగ్రేస్ పార్టీకి మరింత బాద్యతను పెంచిందని, ఇప్పటికే రెండున్నర సంవత్సరాల కాలంలో భూపాలపల్లి పట్టణ అభివృద్ధికి అనేక నిధులను తీసుకురావటం జరిగిందన్నారు. పట్టణ ప్రజలు తమకు ఇచ్చిన అవకాశంను వమ్ము చేయకుండా అభివృద్ధి చేస్తామని ప్రకటించారు. నూతనంగా చైర్మన్‌గా పదవి బాధ్యతలు చేపట్టిన బుర్ర కోంరయ్య మాట్లాడుతూ భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర సత్యనారాయణరావు సహకారంతో కాంగ్రేస్ జండాను భూపాలపల్లి మున్సిపాలిటిపై ఎగురవేయటం జరిగిందని, పట్టణ అభివృద్ధి కోసం తాము కృషి చేస్తామని ప్రకటించారు. వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్ మాట్లాడుతూ దళిత బిడ్డకు వైస్ చైర్మన్‌గా అవకాశం కల్పించిన ఎంఎల్ఎకు రుణపడి ఉంటానని, పట్టణ అభివృద్ధి కోసం తన వంతూ కృషి చేస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రేడ్ కార్పోరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్‌రెడ్డి, జిల్లా కాంగ్రేస్ పార్టీ అద్యక్షులు బట్టు కర్ణాకర్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్‌గా గండ్ర హరీష్‌రెడ్డి

**భూపాలపల్లి, ఫిబ్రవరి16, ప్రభాతవార్త**



భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలో బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్‌గా గండ్ర హరీష్‌రెడ్డిని మాజీ ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి సూచనల మేరకు కౌన్సిలర్‌లు ఎన్నుకున్నారు. కాగా ప్రమాణ స్వీకారం అనంతరం ఓటింగ్ సమయంలో నిరసన వ్యక్తం చేస్తూ బైకాట్ చేశారు. ఈ సందర్భంగా గండ్ర హరీష్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా కాంగ్రేస్ పార్టీ విచిత్రమైన ఎన్నికల హామీలను ఇవ్వటం జరిగిందని, అభివృద్ధి ఎజండా కాకుండా ఎన్నికల సందర్భంగా కాంగ్రేస్ పార్టీకి చెందిన కౌన్సిలర్ అభ్యర్థులు దుష్ట సాంప్రదాయానికి తెరతీసారని, కేవలం గెలవటం కోసం మనీ, మద్యం, ఇతర తాంత్రిక విద్యలను ప్రదర్శించి ఓటర్లను మభ్యపెట్టారని అన్నారు. భూపాలపల్లి మున్సిపాలిటిలో పట్టణ అభివృద్ధి కోసం బిఆర్ఎస్ కౌన్సిలర్‌లు పోరాడి పట్టణ ప్రజల సమస్యల సాధన కోసం పని చేస్తామని హామీ ఇచ్చారు. అంతకుముందు కౌన్సిలర్‌లుగా ఎన్నికైన కౌన్సిలర్‌లను మాజీ ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి సన్మానించటం జరిగింది.

## నా పాక దేవాలయ భూమి సర్వే చేసిన అధికారులు.

..ఆందోళనకు గురై రైతు ఆత్మహత్యాయత్నం.

**చిట్యాల, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :** మండలంలోని నైన్ పాక శ్రీ సర్వతోభద్ర నాపాక దేవాలయ భూములను రెవిన్యూ, దేవాదాయ శాఖ అధికారుల ఆధ్వర్యంలో సోమవారం సర్వే నిర్వహించారు. దీంతో ఆందోళనకు గురైన సమీప రైతు గంజి బిక్షపతి క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు గ్రామస్తులు తెలిపారు. నైన్ పాక గ్రామ శివారులో అతి పురాతనమైన శ్రీ సర్వతోభద్ర నాపాక ఆలయ అభివృద్ధి కోసం అప్పటి మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి కొంతమేరకు కృషి చేశారు. నా పాక దేవాలయ చాతుర్యాన్ని రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు తెచ్చేందుకు కృషి చేశారు. ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఉపక్రమించారు. అయితే నా పాక ఆలయానికి సంబంధించిన భూమి విస్తీర్ణాన్ని పూర్తిస్థాయిలో రికార్డు చేయాలనే సంకల్పంతో దేవాదాయ శాఖ, రెవిన్యూ అధికారులు సర్వే చేయడం ప్రారంభించారు. దేవాలయ భూమికి సమీపంలో సుమారు ఎకరా భూమి సాగు చేసుకుంటున్నా రైతు గంజి బిక్షపతి ఆందోళనకు గురై తాను సాగు చేసుకుంటున్న భూమిలోకి సర్వే అధికారులు రావద్దంటూ క్రిమిసంహారక మందుతో వచ్చి సంఘటన స్థలంలోనే క్రిమిసంహారకమందు సేవించినట్లు గ్రామస్తులు తెలిపారు. గమనించిన గ్రామస్తులు బిక్షపతిని భూపాలపల్లి లోని వంద పడకల ఆసుపత్రికి తరలించినట్లు చెప్పారు. మెరుగైన వైద్యం కోసం అక్కడినుండి పరకాల లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించినట్లు చెప్పారు. ప్రస్తుతం బిక్షపతి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు చెప్పారు. అయితే రైతు బిక్షపతి సాగు చేసుకుంటుంది దేవాలయ స్థలమా.., అతని పట్టా భూమా..? అనేది తేలాల్సి ఉంది. ఈ విషయమై సంబంధిత దేవాదాయశాఖ అధికారులను వివరణ కోసం యత్నించగా అందుబాటులోకి రాలేదు.





## నేటి నుండి వార్డు సభ్యులకు శిక్షణ తరగతులు...

ఎంపీడీవో సురేందర్ గౌడ్



**మొగుళ్లపల్లి, ఫిబ్రవరి 16, ప్రభాత వార్త:** మండలంలోని 14 గ్రామ పంచాయితీలకు సంబందిచిన 106 వార్డు సభ్యులకు మొదటి దశలో నేటి నుండి 21వరకు పంచాయతీ రాజ్ చట్టం పై మొగుళ్ళపల్లి రైతు వేదికలో ఉదయం 9:30 నిమిషాల నుండి 05 గంటల వరకు శిక్షణ తరగతులు నిర్వహించ నున్నట్లు యంపిడిఓ సురేందర్ గౌడ్ తెలిపారు. కావున మండలం లోని అకినపల్లి, అంకుశా పూర్, బద్దంపల్లి, బంగ్లపల్లి, చింతలపల్లి, ఎల్లారెడ్డిపల్లి, గణేష్ పల్లి, గుండ్లకార్తి, ఇప్పలపల్లి, ఇస్సిపేట, కాసుల పహాడ్, కోర్కిశాల, మేదరమెట్ల, మెట్టుపల్లి గ్రామాలకు చెందిన వార్డు సభ్యులు సకాలంలో హాజరుకావాలన్నారు. శిక్షణ తరగతులు అనంతరం ధ్రువ వీకరణ పత్రాలు అందచేయనున్నట్లు అయన తెలిపారు.

## సీఎం కప్ బాస్కెట్ బాల్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక...

పాత ఇస్సిపేట్ గ్రామ క్రీడాకారుడు ఆఖిరానంద్..



**మొగుళ్లపల్లి, ఫిబ్రవరి 16, ప్రభాత వార్త:** మండలంలోని పాత ఇస్సిపేట గ్రామానికి చెందిన పసరగొండ అఖిరానంద్ ఈ నెల 7న జిల్లా కేంద్రం అంబేద్కర్ స్టేడియంలో జిల్లా యువజన క్రీడా , బాస్కెట్ బాల్ అసోసియేషన్ అధ్య వర్యంలో క్రీడాలు నిర్వహించారు, అందులో బాగంగా అఖిరానంద్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయినట్టు అసోసియేషన్ అధ్యక్షులు గండ్ర సత్యనారాయణ రావు ప్రధాన కార్యదర్శి సంగి చరత్, కోశాధికారి సాదరి శ్రీకాంత్, సంయుక్త కార్యదర్శి పాడుగుల శివకుమార్, జిల్లా యువజన క్రీడాల అధికారి చిర్ర రఘు ఒక ప్రకటనలో తెలిపారు, ఈ నెల 20నుండి 23వరకు జరుగు రాష్ట్ర స్థాయి పోటీలు నిజామాబాదు లో జరుగుతాయి అని తెలిపారు. ఆఖిరానంద్ మాట్లాడుతూ.. నన్ను క్రీడాలో ప్రోత్సహించిన పాడుగుల శివకుమార్కి , సాయికుమార్ కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శ...

**మొగుళ్లపల్లి, ఫిబ్రవరి 16, ప్రభాత వార్త:**



మండలంలోని ఇస్సిపేట గ్రామానికి చెందిన పిన్నింటి రాజేశ్వరరావు. మల్యాల రాజేశ్వరరావులు మృతి చెందగా వారి కుటుంబాలను సోమవారం రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగూర్ల వెంకటేశ్వరరావు పరామర్శించి వారి కుటుంబాలకు ప్రఘాడ సానుభూతి తెలిపారు. ఆయన వెంట నాయకులు చదువు అన్నారెడ్డి, చిట్యాల మాజీ మార్కెట్ చైర్మన్ కొడారి రమేష్, మాజీ జెడ్పిటిసి పర్లపల్లి సర్పంచ్ జోరుక సదయ్య. మాజీ ఎంపిటిసి పిన్నింటి వెంకటావు. లింగంపల్లి బాపురావు, పాత ఇస్సిపేట ఉపసర్పంచ్ నేర్పాటి శ్రీనివాస్. జయపాల్, కమలాకర్ తదితరులు ఉన్నారు..

# మున్సిపల్ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం

## -పట్టణ ప్రజలకు అభినందనలు తెలిపిన బీఆర్ఎస్,సిపిఐ

**మహబూబాబాద్ టౌన్,ఫిబ్రవరి16,ప్రభాతవార్త:**
ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో పట్టణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పారని బీఆర్ఎస్, సిపిఐ వార్డు కౌన్సిలర్లు అన్నారు. సోమవారం ప్రమాణ స్వీకారం అనంతరం వార్డు కౌన్సిలర్ అజయ్‌సారథి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి అభ్యర్థులు లేక స్వతంత్ర్య అభ్యర్థిని చైర్మన్‌ను చేశారని ఎద్దేవా చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాదించిన స్వతంత్ర అభ్యర్థులకు కాంగ్రెస్ కండువా కప్పి తాము విజయం సాదించినట్లుగా కాంగ్రెస్ పార్టీ భావిస్తుందని వీటన్నింటిని పట్టణ ప్రజలు గమనిస్తున్నారని,



రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ఆయన వెంట బీఆర్ఎస్, సీపీఐ నూతన వార్డు కౌన్సిలర్‌లు ఉన్నారు.

# మేఘ్య తండాలో సేవాలాల్ జయంతి వేడుకలు

**చిన్నగూడూరు,ఫిబ్రవరి16,ప్రభాతవార్త:**



చిన్నగూడూరు మండలంలోని మేఘ్యతండా గ్రామంలో బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలను స్థానిక హనుమాన్ ఆలయంలో ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వమించారు. భోగ్ బండారో, భోగ్ కట రోగ బంజారా సాంప్రదాయ నృత్యాలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సేవాలాల్‌సేన మండల అధ్యక్షుడు బాదావత్ సురేష్, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు భూక్య చిరంజీవిలు మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ చూపిన మార్గంలో యువత నడువాలని, చెడు వ్యసనాలకు బానిస కాకుండా భక్తిమార్గంలో ఉండాలని, తండా సంస్కృతి సాంప్రదాయాలను కాపాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జయప్రకాష్, జ్యోతి రాము, సావిత్రి, రఘు, బద్రి, లక్ష్మణ్, శ్రీకాంత్, బుజ్జిరెడ్డి, మంగిలాల్, మల్సూర్, చంద్రు, శ్రీరామ్, వీరన్న, వాల్య, మురళి, శివాజీ సాగర్, నరేష్, భాస్కర్, భద్రు, ఈర్యనాయక్, తండాపెద్దలు, యువకులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న పంట యాజమాన్య పద్ధతులపై అవగాహన

**గార్ల,ఫిబ్రవరి16,ప్రభాతవార్త:**
మండలంలోని సీతంపేట గ్రామంలో మండల వ్యవసాయ అధికారి కావటి రామారావు మొక్కజొన్న పంట క్షేత్రసందర్శన చేపట్టి రైతులకు మొక్కజొన్న పంట యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు రసాయనిక ఎరువులను మోతాదులో వాడాలని, క్రిమి సంహారక మందులు వాడకం వలన భూమి భౌతికస్థితిని కోల్పోయి పంటలకు అనుకూలంగా మారి నేల చౌడుబారడం వలన పంటలు ఎదుగుదల కోల్పోతాయని సేంద్రియ కార్బనశాతం తగ్గుతుందని తద్వారా భూసారం దెబ్బతింటుందని రైతులు రసాయన ఎరువులు, యూరియా వాడకం తగ్గించి జీవన ఎరువులు, పాస్ఫో బాక్టీరియాతో పాటుగా సేంద్రియ ఎరువులను విడిగా వాడాలని సూచించారు. రైతులు వ్యవసాయ అధికారులు,



శాస్త్రవేత్తల సలహాలు సూచనలు పాటించాలని మేలైన యాజమాన్య పద్ధతులు, సమగ్ర సస్య రక్షణ సమగ్ర పోషకాలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## అక్కమ్మ భౌతిక కాయానికి నివాళులు అర్పించిన మాజీ సొసైటి చైర్మన్

**బయ్యారం,ఫిబ్రవరి16,ప్రభాతవార్త:**



బయ్యారం మండల కేంద్రానికి చెందిన కొండూరి రవికుమార్ మాతృమూర్తి అక్కమ్మ అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. విషయం తెలుసు కున్న బయ్యారం సొసైటి మాజీ చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి, సొసైటి మాజీ డైరెక్టర్ తిరుమల ప్రభాకర్‌రెడ్డి, తిరుమల చంద్రారెడ్డి, వీరబోయిన సంపత్‌యాదవ్ భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అక్కమ్మ కుమారుడు రవికుమార్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి అక్కమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

## బయ్యారం వ్యవసాయ విస్తరణ అధికారిగా రెడ్యా

**బయ్యారం,ఫిబ్రవరి16,ప్రభాతవార్త:**



బయ్యరం క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారిగా బి.రెడ్యాను నియమించినట్లు మండల వ్యవసాయ అధికారి కే.రాజు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బయ్యారం క్లస్టర్ రైతులకు ఇక నుండి సేవలు అందించనున్నట్లు తెలిపారు. బయ్యారం రైతులు ఏఈఓ రెడ్యాని వ్యవసాయ సంబందించిన సేవల కోసం ఏఈవోను సంప్రదించాలన్నారు. రైతుల సంప్రదించాల్సిన నెంబర్ 8977768200 ను సంప్రదించాలన్నారు.

## కోటగడ్డలో వైభవంగా శివపార్వతుల కళ్యాణ వేడుకలు

**బయ్యారం,ఫిబ్రవరి16,ప్రభాతవార్త:**



బయ్యారం మండలంలో ప్రసిద్దిగాంచిన అతి పురాతన కంఠమహేశ్వర స్వామి దేవాలయంలో మహా శివరాత్రిని పురస్కరించుకొని శివపార్వతుల కళ్యాణం, ఆలయ ధర్మకర్త కుంజా బిక్షమయ్య ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. అర్చకులు తిరుగిరి యాదగిరి స్వామి చేతుల మీదుగా కళ్యాణం నిర్వహించారు. ఈ కళ్యాణంలో ఆలయ ధర్మకర్త కుంజా బిక్షమయ్య, భువనేశ్వరి దంపతులు, నూతక్కి రంజిత్‌కుమార్, అన్నపూర్ణ, వెంకన్న, ధనలక్ష్మి, రాజా శిరీష, కాయం వరలక్ష్మి, నర్సింహారావు దంపతులు, నిఖిల్ దంపతులు, రామాచారి దంపతులు, వీరస్వామి నవ్య దంపతులు, బుచ్చిబాబు శ్రీమతి దంపతులు పీటల మీద కూర్చొని కళ్యాణం నిర్వహించారు. ఈ సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సహకరించిన గ్రామ పెద్దలకు, గ్రామస్థులకు, ఆలయ నిర్వహకులు బిక్షమయ్య, భువనేశ్వరిలకు సహకరించిన అందరికి కృతజ్ఞతలు తెలిపారు.

## మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

## కొత్తపేటలో జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్

### -విజేత చిన్న కృష్ణాపురం

**బయ్యారం,ప్రభాత వార్త,ఫిబ్రవరి 16:**



యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించే లక్ష్యంతో గంధంపల్లికొత్తపేట యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ విజయవంతంగా సోమవారం ముగిసింది.పలువురు ఇతర మండలాలు,గ్రామాల నుంచి వచ్చిన జట్లు ఉత్సాహంగా పాల్గొని పోటీలను రసవత్తరంగా మార్చాయి. ఈ టోర్నమెంట్‌లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన చిన్న కృష్ణాపురం జట్టు మొదటి బహుమతిని కైవసం చేసుకుంది.ద్వితీయ బహుమతిని సీతంపేట జట్టు సాధించగా,తృతీయ బహుమతి గంధంపల్లి ఎఫ్ఐసిసి టీమ్ గెల్చుకుంది.టోర్నమెంట్‌లో అద్భుత ఆటతీరుతో మెప్పించిన చిన్న కృష్ణాపురం జట్టు సభ్యుడు శంకర్"మ్యాన్ ఆఫ్ ద సిరీస్" పురస్కారం అందుకున్నారు.ఈ పోటీలు విజయవంతం కావడానికి సహకరించిన క్రీడాకారులు,గ్రామ పెద్దలు, ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలిపారు.బహుమతి దాతలు మొదటి బహుమతి గంధంపల్లి కొత్తపేట సర్పంచ్ భూక్య ప్రవీణ్ నాయక్ 30వేలు,2వ బహుమతి ఉర్దండు జ్ఞాపకార్థం20వేలు,3వ బహుమతి సింగారం సర్పంచ్ సపవత్ రాందాస్10వేలు అందించారు.ఈ కార్యక్రమంలో బహుమతులు అందజేసిన వారు వార్డు మెంబర్లు చల్లా సురేష్,పసుపులేటి సతీష్, కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు వడ్డే ఉదయ్,మదన్,కోడిశాల సాదన్, నారగోని రాంబాబు,వర్స ప్రకాష్, క్రీడాకారులు క్రీడాభిమానులు గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సర్కిల్ క్రికెట్ విజేత బయ్యారం జట్టు

**బయ్యారం,ప్రభాత వార్త,ఫిబ్రవరి 16:**



బయ్యారం మండల కేంద్రంలో గాంధీ సెంటర్ క్రీడా మైదానంలో గత వారం రోజుల నుండి బయ్యారం స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సర్కిల్ క్రికెట్ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకి బయ్యారం సర్పంచ్ గుగులోత్ శాంతి కిషన్ నాయక్ బహుమతులు ప్రధానం చేశారు.మొధటి బహుమతి విజేత బయ్యారం జట్టుకు బయ్యారం సర్పంచ్ శాంతి కిషన్ నాయక్ 15,000 వేలు ప్రైజ్ మని,ట్రోఫీ ప్రధానం చేశారు.రెండవ బహుమతి గుంపెల్లగూడెం జట్టుకు 10 వేలు ప్రైజ్ మని జెగ్గుతండా సర్పంచ్ బొల్లి జయంతి, వెంకటకృష్ణ చేతుల మీదుగా అందించారు.మూడవ బహుమతి కట్టుగూడెం జట్టుకు కత్తి రమేష్ 8 వేలు ప్రైజ్ మని అందించారు.నాలుగవ బహుమతి బయ్యారం మాజిద్ టీం,4 వేలు రిటైర్డ్ ఆర్మీ తుపాకుల సతీష్ ప్రైజ్ మని అందించారు.ఈ కార్యక్రమంలో బొల్లి జయంతి వెంకటకృష్ణ,ఉపసర్పంచ్ ఏనుగుల ఉమా,గుంజ వీరాస్వామి, ములుకురి వీరారెడ్డి,నాయిని శ్రీనివాస్ రెడ్డి,వార్డు సభ్యురాలు పెద్దినేని శాంత, తమ్మిశెట్టి రామదాస్,నందగిరి భద్రయ్య,నందిపాటి బవాణి, తునికిపాటి నాగేందర్,కాశీమ్, రంజిత్,తదితరులు పాల్గొన్నారు.

## తాసిల్దార్ ను కలిసిన కౌసల్యాదేవిపల్లి సర్పంచ్

నర్సింహులపేట,ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

నర్సింహులపేట తాసిల్దార్ రమేష్ బాబును కౌసల్యాదేవిపల్లి గ్రామ



సర్పంచ్ ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ రవి మాజీ సర్పంచులు చంద్రారెడ్డి, గొట్టిముక్కుల నరసింహా రెడ్డి, కొత్త వెంకటయ్య,మండల యూత్ నాయకులు బానోత్ సురేష్, హరీష్ లు తాసిల్దార్ రమేష్ బాబు ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా తాసిల్దార్ రమేష్ బాబు మాట్లాడుతూ.. గ్రామ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషిచేసి ప్రజల మన్నలను పొందాలని సూచించారు.

## సీఎం కప్ వాలీబాల్ బాలికల విభాగంలో మొదటి స్థానం

నరసింహుల పేట ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

జిల్లా కేంద్రంలో నిర్వహించిన సీఎం కప్ జిల్లాస్థాయి పోటీలలో వాలీబాల్ విభాగంలో నరసింహులపేట మండల కేంద్రం చెందిన హై



స్కూల్ విద్యార్థులు సీఎం 2025 కప్ కు పాఠశాలకు చెందిన సుజాత కళ్యాణి వైష్ణవి లాస్య అయోష ఐచర్య నలుగురు విద్యార్థులు ఎంపిక కావడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామ్మోహన్రావు తెలిపారు ఎంపికైన విద్యార్థులకు పాఠశాల బృందం వారి ఆధ్వర్యంలో అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పిడి శంకర్ పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక శోభతో.. శివపార్వతుల కళ్యాణ వైభోగం.

### సారంగేశ్వరుని వివాహ మహోత్సవం

తొర్రూరు ఫిబ్రవరి15 ప్రభాతవార్త

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని తొర్రూర్ పట్టణంలోని అత్యంత పురాతన, ప్రసిద్ధ శ్రీ పార్వతీ సమేత శ్రీ సారంగేశ్వర స్వామి దేవస్థానం ఆధ్యాత్మిక కాంతులతో విరాజిల్లింది.లోక కళ్యాణాన్ని కాంక్షి స్తూ ఆలయ అర్చకులు నిర్వహించిన శివపార్వతుల కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా, శాస్త్రోక్తంగా జరిగింది.ఈ అద్భుత ఘట్టాన్ని తిలకించే ందుకు భక్తులు వేల సంఖ్యలో తరలిరావడంతో ఆలయ పరిసరాలన్నీ కిక్కిరిసిపోయాయి. ఆదివారం అర్ధరాత్రి దాటిన తర్వాత విశేషమైన లింగోద్భవ కాల అభిషేకాలను నిర్వహించారు. అనంతరం తెల్లవారుజామున వేద పండితుల మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాల నడుమ కళ్యాణ క్రతువును మొదలుపెట్టారు.స్వామి వారు, అమ్మవార్లను పట్టువస్త్రాలతో అలంకరించి, వేదోక్తంగా వివాహ వేడుకను పూర్తి చేశారు.

**ముత్యాల తలంబ్రాలు..భక్తకోటి పరవశం:** కళ్యాణ మహోత్సవంలో భాగంగా నిర్వహించిన ముత్యాల తలంబ్రాల వేడుక భక్తులను మంత్రముగ్ధులను చేసింది.ఓం నమః శివాయ అనే శంఖారావం మధ్య భక్తులు స్వామివారిని దర్శించుకుని పునీతులయ్యారు. ఆలయ కమిటీ వారు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా దర్శన క్యూలైన్లు, మంచినీటి సౌకర్యాలను కల్పించారు.



## ఉపాధి హామీ పనులు ప్రారంభం : సర్పంచ్ కైలా

నరసింహుల పేట ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

పకీర తండా గ్రామపంచాయతీ శివారు పైలగుట్ట వద్ద ఉపాధి హామీ పనులను సోమవారం సర్పంచ్ గుగులోతు కైలా రవి ప్రారంభించారు ఈ



సందర్భంగా సర్పంచ్ కైలా మాట్లాడుతూ ప్రభుత్వం కూలీల సంక్షేమ దృష్టిలో పెట్టుకొని ఉపాధి హామీ పథకం ద్వారా వంద రోజులు పని కల్పించి కూలీల సంక్షేమం కోసం కృషి చేస్తుందని ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉపాధి హామీ పథకాన్ని కూలీలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు దీంతోపాటు పని నిర్వహించే ప్రదేశాలలో కూలీలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల వసతులను ఏర్పాటు చేయాలని ఉపాధి హామీ సిబ్బందికి సూచించారు ఈ కార్యక్రమంలో సీనియర్ మేట్ గుగులోతు వీరు కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## నర్సరీల నిర్వాహణలో నిరక్ష్యం వహించొద్దు: ఎంపీడీవో

ఇనుగుర్తి, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త:

నర్సరీల్లో నిర్వాహణలో నిరక్ష ్యం వహించవద్దని ఎంపీడీవో పార్థసారధి అన్నారు. మండల పరిధిలోని రాము తండా గ్రామ పంచాయతీలో సోమవారం నాడు విస్తృతంగా పర్యటించారు. గ్రామంలోని నర్సరీ మొక్కలను మరియు ఉపాధి హామీ పథకం కింద జరుగుతున్న పనులను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో పార్థసారధి మాట్లాడుతూ.. రాబోయే



వర్షాకాలం నాటికి ప్రతి మొక్కను నాటడానికి సిద్ధం చేయాలని, నర్సరీల నిర్వహణలో ఎలాంటి అలసత్వం వహించకూడదని స్పష్టం చేశారు. మొక్కల పెరుగుదలపై ప్రత్యేక నిఘా ఉంచాలని, క్రమం తప్పకు ండా నీరు పోస్తూ సంరక్షి ంచాలని సూచించారు. అనంతరం ఉపాధి హామీ పనులను పరిశీలిస్తూ కూలీ లకు పని ప్రదేశంలో ఇబ్బందులు కలగకుండా చూడాలని, కొలతల ప్రకారం పనులు జరిగేలా చూడాల్సిన బాధ్యత క్షేత్రస్థాయి సిబ్బందిపై ఉందన్నారు. నాణ్యతతో కూడిన పనులు చేపట్టడం ద్వారానే గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ భూక్య మీటు నాయక్, టీపీఓ కోటి, ఫీల్డ్ అసిస్టెంట్లు ఇంచార్జ్ రమేష్, ఇస్లావత్ వెంకన్న, బానోత్ ఈరు మరియు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాలల్లోనే నాణ్యమైన విద్య : ప్రిన్సిపల్ జయశ్రీ

ఇనుగుర్తి, ఫిబ్రవరి 16,ప్రభాతవార్త:

ప్రభుత్వ కళాశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని స్థానిక సాంఘీక సంక్షేమ గురుకుల కళాశాల ప్రిన్సిపల్ జయశ్రీ అన్నారు. ఈ సందర్భంగా సోమవారం నాడు తొర్రూర్ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మరియు అధ్యాపక బృందం ఇనుగుర్తి బాలికల గురుకుల కళాశాలని సందర్శించి విద్యార్థినులకు డిగ్రీ కళాశాల తొర్రూరు 202627 విద్యా సంవత్సరంలో ప్రవేశం కొరకు ప్రత్యేక అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రిన్సిపల్ జయశ్రీ మాట్లాడుతూ.. ప్రభుత్వ డిగ్రీ కళాశాల తొర్రూర్ లో అన్ని విధాల సదుపాయాలు, వనరులున్నాయని, అనుభవజ్ఞులైన అధ్యాపకులచే బోధన చేస్తారన్నారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా,, బొలగాని రాములు మాట్లాడుతూ.. ప్రతీ సంవత్సరం ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నామని, కళాశాలలో సైన్స్ విభాగాలలో ఉన్నటువంటి అధునాతనమైనటువంటి లాబరేటరీ సదుపాయాల గురించి వివరించారు. కళాశాల విద్యార్థులు డిగ్రీ కాలేజీలో ప్రవేశాలు పొందాలని సూచించారు. కార్యక్రమంలో బాలికల కళాశాల మరియు ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.






## ఎమ్మెల్యే సహకారంతో మండలాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జినకల రమేష్

నరసింహుల పేట ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు డోర్నకల్ ఎమ్మెల్యే



ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ సాకారంతో నరసింహుల పేట మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుతానని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జినుకల రమేష్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు ప్రతి హామీని అమలుపరచి ఒకవైపు అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలందరికీ ఎలాంటి రాజకీయ వివక్షత లేకుండా అందించడం జరుగుతుందన్నారు దీంతోపాటు రైతుల సంక్షేమ దృష్టిలో పెట్టుకొని రైతు పంట పెట్టుబడులకు పంట పెట్టుబడి సాయం వానాకాలం సన్న రకాల వడ్లకు బోనస్ ప్రభుత్వం రెండు రోజుల్లో రైతుల ఖాతాలో జమ చేయడం జరుగుతుందని ఆయన అన్నారు.

## ఘనంగా రథోత్సవం

నర్సింహులపేట ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వరి స్వామి ఆలయంలో మహాశివరాత్రి పురస్కరించుకొని ఆదివారం నిర్వహించిన శివ పార్వతి కళ్యాణం అనంతరం ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన శివ పార్వతి రథోత్సవం స్థానిక శివాలయం నుండి గ్రామంలో వాడవాడనా రథోత్సవం అంగరంగ వైభవంగా స్వామివారి ఊరేగింపుతో ఆట డిజె సాంగ్ లతో మంగళహారలతో ఊరేగింపుగా ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు అన్నవజ్జల సూర్య ప్రకాష్ అర్చకులు దేవేందర్ శర్మ ఆలయ కమిటీ నిర్వాహకులు రమేష్ నర్సింహారెడ్డి కనకం సోమిరెడ్డి జనార్దన్ రెడ్డి రథోత్సవానికి సహకరించిన దాతలు స్థానిక ఎస్సై సురేష్ ఎనగాల కృష్ణారెడ్డి సహకరించడంతో ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో వారికి అభినందనలు తెలియజేశారు.

## పరిసరాలు పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలి

### మండల వైద్యాధికారి కవి

నరసింహుల పేట ఫిబ్రవరి 16 ప్రభాత వార్త

ప్రతి ఒక్కరు పరిసరాలు పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలని దంతాలపల్లి మండల వైద్య అధికారి కవిత విద్యార్థులకు సూచించారు సోమవారం మండలంలోని కేజీబీవీ బాలికల హాస్టల్ సందర్శించి అనంతరం విద్యార్థుల ఆరోగ్య సంక్షేమాన్ని తెలుసుకొని 57 మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి రక్తం తక్కువగా ఉన్న విద్యార్థులకు ఐరన్ టాబ్లెట్లు అందించి అనంతరం పాఠశాలలోని వాటర్ ట్యాంకులు వంటగదిని పరిశీలించి అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా తీసుకొని పరిసరాలు పరిశుభ్రత తమ బాధ్యతగా భావించుకోవాలని విద్యార్థులకు సూచించారు ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ సంజీవరావు సూపర్వైజర్లు సుజాత మంగమ్మ ఎం ఎల్ హెచ్ పి అన్వేష్ సిబ్బంది సునీత ఆశ వర్కర్ సరస్వతి తదితరులు పాల్గొన్నారు.



## కేయూ పీజీ మొదటి సెమిస్టర్ పరీక్షల టైంటేబుల్ విడుదల

**ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 16 (ప్రభాతవార్త) :**
కాకతీయ విశ్వవిద్యాలయ పి.జి. మొదటి సెమిస్టర్ పరీక్షా టైం టేబుల్‌ను పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల, అదనపు పరిక్షల నియంత్రణ అధికారి డాక్టర్ పి. శ్రీనివాస్ విడుదల చేశారు. మొదటి పేపర్ ఈనెల 25న, రెండవ పేపర్ 27న, మూడవ పేపర్ మార్చి 2న, నాల్గవ పేపెర్ మార్చి 5న, ఐదవ పేపర్ మార్చి7న, ఆరవ పేపర్ మార్చి 9వ తేదిన ప్రతీరోజు మధ్యాహ్నం 2.00గంటల నుంచి 5.00గంటల మధ్య జరుగుతాయని, మరిన్ని వివరాలు విశ్వవిద్యాలయ వెబ్‌సైట్ చూడాలి అని వారు పేర్కొన్నారు.

**– ఎంసీఏ మొదటి సెమిస్టర్ పరీక్షల టైం టేబుల్ విడుదల..:**
కాకతీయ విశ్వవిద్యాలయ ఎం.సి.ఎ మొదటి సెమిస్టర్ పరిక్షా టైం టేబుల్‌ను పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల, అదనపు పరిక్షల నియంత్రణ అధికారి డాక్టర్ అసిం ఇక్బాల్ విడుదల చేశారు. మొదటి పేపర్ ఈనెల26న, రెండవ పేపర్ 28న, మూడవ పేపర్ మార్చి 4న, నాల్గవ పేపెర్ 6న, ఐదవ పేపర్ 9వ తేదిన ప్రతీరోజు మద్యాహ్నం 2.00 గంటల నుంచి 5.00గంటల మధ్య జరుగుతాయని, మరిన్ని వివరాలు విశ్వవిద్యాలయ వెబ్‌సైట్ చూడాలని వారు పేర్కొన్నారు.

**– ఎంబీఏ మొదటి సెమిస్టర్ పరీక్షల టైం టేబుల్ విడుదల..:**
కాకతీయ విశ్వవిద్యాలయ ఎం.బి.ఎ మొదటి సెమిస్టర్ పరిక్షా టైం టేబుల్‌ను పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల, అదనపు పరిక్షల నియంత్రణ అధికారి డాక్టర్ అసిం ఇక్బాల్ విడుదల చేశారు. మొదటి పేపర్ ఈనెల 26న, రెండవ పేపర్ 28న, మూడవ పేపర్ మార్చి4న, నాల్గవ పేపెర్ 6న, ఐదవ పేపర్ 9న, ఆరవ పేపర్ 11న, ఏడవ పేపెర్ 13వ తేదిన ప్రతీరోజు మద్యాహ్నం 2.00 గంటల నుంచి 5.00గంటల మధ్య జరుగుతాయని, మరిన్ని వివరాలు విశ్వవిద్యాలయ వెబ్ సైట్ చూడాలని వారు పేర్కొన్నారు.

## రోడ్డు వేశారు స్తంభాలు మరిచారు.

**తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 16(ప్రభాత వార్త)**
తిరుమలయపాలెం మండలం రాజారం గ్రామంలో గత ప్రభుత్వ హయాంలో ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన (పీ.ఎం.జీ.ఎస్.వై) క్రింద బోడియా తండ నుండి జూపెడ గ్రామానికి మంజూరైన రోడ్డు పనులు 90!! శాతం వరకు పూర్తియి, రాజారం గ్రామంలో పెండింగ్ లో వుంది. దానిని ఇటీవల ప్రారంభించారు. ఐతే రోడ్డుకు అడ్డుగా ఉన్న కొన్ని గోడలు/అరుగులు కూలగొట్టారు. కానీ రోడ్డుకు అడ్డుగా మధ్యలో వున్న కరెంటు స్థాంభాలను తీయకుండా రోడ్డును నిర్మిస్తున్నారు. స్తంభాలను పక్కకు జరపకుండా రోడ్డును నిర్మిస్తే భవిష్యత్తులో స్తంభాలను తొలగించాల్సి వచ్చినప్పుడు రోడ్డు దెబ్బతినే అవకాశం ఉందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే గ్రామ సర్పంచ్ మరియు విద్యుత్ అధికారులు స్పందించి కరెంటు స్తంభా లను పక్కకు జరిపి రోడ్డు నిర్మాణం చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## సామాజిక ఆరోగ్య కేంద్రంను ఆకస్మికంగా సందర్శించిన కార్యకల్ప బృందం

**నేలకొండపల్లి, ఫిబ్రవరి 16 (ప్రభాతవార్త):**
నేలకొండపల్లి సామాజిక ఆరోగ్య కేంద్రంను సోమవారం కాయకల్ప బృందం ఆకస్మికంగా సందర్శించింది.కాయకల్ప ఇంటర్నల్ అసిస్టెంట్ డాక్టర్ ముక్కంటేశ్వరరావు ఆధ్వర్యంలో బృందంహాస్పిటల్ మొత్తం కలియతిరిగి చూశారు. హస్పిటల్ లోని పరిసరాలను పరిశీలించారు. రికార్డులను తనిఖీ చేశారు. రోగులకు అందుతున్న ఆహారం నాణ్యతను పరిశీలించారు. రోగుల వద్దకు వెళ్లి వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. మందుల పంపిణీ ఎన్ని రకాల మందులు ఉన్నాయి. ఎంత మందికి అందిస్తున్నారు. ప్రతీ రోజు ఓపీ ఎంత ఉంటుంది. రోగులకు అందుతున్న సేవల గురించి అడిగి తెలుసు కున్నారు. హస్పిటల్ లో పారిశుద్ధ్యం, పరిసరాలను తిరిగి పరిశీలించారు. అనంతరం, వైద్యాధికారులతో వారు ప్రత్యేక సమావేశంను నిర్వహించారు. కాయకల్పకు అవసరమైన సౌకర్యాలు గురించి చర్చించారు. వైద్య సేవల పట్ల వారు సంతృప్తిని వ్యక్తం చేసినట్లు వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి సిహెచ్ సి వైద్యాధికారులు డాక్టర్ మంగళ, డాక్టర్.కే.రాజేష్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ధ్యానం చేయడంలో ఆలోచనలో స్వస్థచల్లా శ్రీనివాసరావు

**కారేపల్లి ఫిబ్రవరి16 (ప్రభాతవార్త)**
ప్రతి ఒక్కరూ ఉదయం ధ్యానం చేయడంలో తమ ఆలోచనలలో స్వస్థత చేకూరుతుందని పత్రీజీ సేవాదళ్ అధ్యక్షుడు చల్ల శ్రీనివాసరావు అన్నారు సింగరేణి మండలంకస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం, జూనియర్ కళాశాలలో సోమవారం ఉదయం ధ్యాన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థినులకు మానసిక ప్రశాంతత, ఏకాగ్రత పెంపొందించేందుకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా నిర్వాహకులు పత్రీజీ సేవాదళ్ అధ్యక్షుడు చల్లా శ్రీనివాసరావు కళాశాల ప్రిన్సిపల్ రూప్సీ సౌజన్య మాట్లాడుతూ విద్యార్థులలో ఒత్తిడి తగ్గి చదువుపై దృష్టి కేంద్రీకరించగలరని తెలిపారు.

## ఆలయాన్ని సందర్శించిన రాధా మనోహర్ దాస్

**గూడూరు, ఫిబ్రవరి 16, (ప్రభాతవార్త)**
ప్రముఖ హిందూ ధర్మ ప్రచారకుడు రాధా మనోహర్ దాస్ సోమవారం రాత్రి గూడూరు లోని శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి ఆలయాన్ని సందర్శించారు. వరంగల్ జిల్లా పర్యటనలో భాగంగా ఆయన సోమవారం



రాత్రి గూడూరు గ్రామానికి చేరుకోగా స్థానిక విశ్వహిందూ పరిషత్, సేవికాసమితి ల ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఊరేగింపుగా లక్ష్మీ నారాయణ స్వామి ఆలయం వరకు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందువులంతా ప్రపంచశాంతిని కోరేవారని అన్నారు. పండితుడే కాకుండా పామరుడైనా ఏ హిందువైనా సర్వేజన సుఖినోభవంతు అంటారన్నారు. దేశ రక్షణకు హిందూ ధర్మ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కంకణ బద్ధులై ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మలు నాయక్ తో పాటు పలువురు స్థానిక హిందూ సంస్థల ప్రముఖులు పాల్గొన్నారు.

## దేశానికి మౌళిక సదుపాయాలు అత్యంత ప్రాముఖ్యమైనవి

**ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 16 (ప్రభాతవార్త) :**
"భారతదేశానికి తగిన ప్రాథమిక మౌలిక సదుపాయాలు, ఆహారం, నివాసం, విద్య, ఆరోగ్యం వంటి అవసరాలు ఇప్పటికీ అత్యంత ప్రాముఖ్యమైనవే" అని కేయూ వైస్‌చాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్ రెడ్డి పేర్కొన్నారు. విశ్వవిద్యాలయ సెనెట్ హాల్‌లో రాజకీయ శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో, రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం అధ్యక్షతన నిర్వహించిన రెండు రోజుల జాతీయ సదస్సు ప్రారంభ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమం అవసరమే అయినప్పటికీ దీర్ఘకాలిక అభివృద్ధి కూడా సమానంగా ముఖ్యమని పేర్కొన్నారు. దేశంలో ధనిక–పేదల మధ్య అంతరం పెరుగుతున్నదని వివిధ నివేదికలు సూచిస్తు న్నాయని తెలిపారు. సహానుభూతితోనే సంక్షేమం ప్రారంభమవుతుంది. అయితే, దానికి బలమైన ఆధారాలు, సమగ్ర ప్రణాళిక, సమర్థవంతమైన అమలు అవసరం" అని ఆయన అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ పొలి టికల్ సైన్స్ విభాగం విశ్రాంత ఆచార్యులు ఆచార్య కంచె ఐలయ్య తన కీలక ఉపన్యాసంలో విద్యార్థులు పుస్తక ప్రియులుగా మారాలని, సమాజిక అంశాలపై లోతైన అవగాహన కలిగి ఉండాలని సూచించారు. విద్యే వ్యక్తిని ముందుకు నడిపించే ప్రధానశక్తి అని ఆయన పేర్కొన్నారు. ఆంగ్ల భాషపై పట్టు పెంపొందించుకోవడం ద్వారా వ్యక్తిగత సామర్థ్యం అవకాశాలు పొందవచ్చు అన్నారు. ఆంధ్రజ్యోతి మాజీ సంపాదకులు డాక్టర్ కే. శ్రీనివాస్ తన ప్రసంగంలో నూతన ఆర్థిక విధానాల నేపథ్యంలో అమలులోకి వచ్చిన సంక్షేమ పథకాల ప్రభావాన్ని విశ్లేషించారు. ఉస్మానియా యూనివర్సిటీ పొలిటికల్ సైన్స్ విభాగ విశ్రాంత ఆచార్యులు ఆచార్య కోదండరామ్ తన ప్రసంగంలో సంక్షేమ పథకాల అమలుపై విమర్శాత్మక విశ్లేషణ చేశారు. ప్రస్తుతం అమలవుతున్న అనేక సంక్షేమ పథకాలు "కంటి తుడుపు చర్యలుగా" మారుతున్నాయని ఆయన వ్యాఖ్యాని ంచారు. సభకు అధ్యక్షత వహించిన సెమినార్ డైరెక్టర్, ఆచార్య వి.రామ చంద్రం మాట్లాడుతూ రెండు రోజుల జాతీయ సదస్సు లో వివిధ అంశాల పై చర్చలు జరుగుతాయి అని అన్నారు. డీన్ ఆచార్య బి.సురేష్‌లాల్ మాట్లాడుతూ కార్పోరేట్‌కు రెబాటే ఇస్తున్నప్పుడు పేదలకు సంక్షేమం ఇవ్వవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో సెమినార్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ సంకినేని వెంకట్, పార్శ్య ప్రణాళిక అధ్యక్షులు డాక్టర్ గడ్డం కృష్ణయ్య, డాక్టర్ వి.సత్యనా రాయణ, డాక్టర్ వి.నాగరాజు, విశ్రాంత ఆచార్యులు ఆచార్య రఘురాంరెడ్డి, ఆచార్య వీరన్న, ఆచార్య దినేష్‌కుమార్, డాక్టర్ హరిప్రసాద్, డాక్టర్ సంజీవరెడ్డి, బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యా ర్థులు పాల్గొన్నారు, సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.







## సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు గా జేజ్జరీ రాము

**గంగారం ఫిబ్రవరి 16,(ప్రభాతవార్త)**



గంగారం మండలం లో ని 12గ్రామపంచాయతీ ల సర్పంచ్ లు సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు గా జేజ్జరీ రాము, ప్రధానకార్యదర్శి గా, బచ్చల లక్ష్మణ్, ఉపాధ్యక్షులు గా, మూడీగా విరభద్ర ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు కమిటీ సభ్యులు గా సురేష్, తార, స్వరూప, రామారావు, కృష్ణారావు, సంధ్యారాణి లను ఎన్నుకున్నారు

## బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడిగా తులసిరామ్

**గూడూరు ఫిబ్రవరి 16 (ప్రభాతవార్త)**
మండలంలోని అయోధ్య పురం గ్రామంలో బిఆర్ఎస్ గ్రామ కమిటీ నూతన కార్యవర్గ ఎన్నిక సోమవారం నిర్వహించారు. గ్రామ శాఖ అధ్యక్షుడిగా గుగులోతు తులసిరాం (మాజీ సర్పంచ్) ఎన్నికయ్యారు. అదేవిధంగా ప్రధాన కార్యదర్శిగా నలమాస యాకయ్య, ఉపాధ్యక్షుడిగా అన్నబోయిన దేవేందర్, కోశాధికారిగా వంగపండ్ల మల్లేష్, బిఆర్ఎస్ యూత్ గ్రామ అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా కొరివి సురేష్, బొద్దుల రాకేష్, కార్యదర్శిగా రూపిరెడ్డి భరత్ రెడ్డి లు ఎన్నికయ్యారు. బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి, మండల శాఖ అధ్యక్షుడు వేం వెంకట కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఈ గ్రామ శాఖ ఎన్నిక నిర్వహించారు.

## కేసముద్రం చైర్ పర్సన్ గా సునీఎంపి ఓటుతో దక్కిన పీఠం

**కేసముద్రం, ఫిబ్రవరి 16, (ప్రభాతవార్త)**
నూతనంగా ఏర్పడిన కేసముద్రం మున్సిపాలిటీ తొలి చైర్ పర్సన్ గా బానోతు సునీత ఎన్నికయ్యారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో 16 వార్డులకు గాను అధికార కాంగ్రెస్ పార్టీ ఎనిమిది వార్డులు గెలుపొందగా ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ ఎనిమిది స్థానాలు గెలిచింది. దీంతో ఏ పార్టీకి స్పష్టమైన మెజారిటీ లేక చైర్మన్ ఎన్నిక పై ఉత్కంఠ ఏర్పడింది. కాగా సోమవారం మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక నిర్వహించగా ఎక్స్ అఫీషియో సభ్యుడుగా హాజరైన మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. కాంగ్రెస్ పార్టీ నుండి రెండవ వార్డు కౌన్సిలర్ గా గెలుపొందిన బానోత్ సునీత కు ఎంపీ తన ఓటు వేయడంతో నూతన మున్సిపాలిటీకి చైర్పర్సన్ గా సునీత ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇదిలా ఉండగా వైస్ చైర్మన్ గా అధికార పార్టీకి మెజార్టీ ఉండడంతో 13వ వార్డు కౌన్సిలర్ గా గెలుపొందిన డాక్టర్ అల్లం రమ వైస్ చైర్ పర్సన్ గా




ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన మున్సిపాలిటీలో తమపై నమ్మకంతో ఎన్నుకున్నందుకు ప్రజాపాలనే ధ్యేయంగా మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలందరికీ అండగా ఉంటామని కాంగ్రెస్ ప్రభుత్వంలో కేసముద్రం పట్టణాన్ని మరింత అభివృద్ధి బాటలో నడిపిస్తామన్నారు. స్థానిక ఎంపీ పోరిక బలరాం నాయక్, ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్, సిఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు.

# తొర్రూరు లో హై టెన్షన్

కాంగ్రెస్ బిఆర్ఎస్ శ్రేణుల మధ్య వాగ్వాదం
...ఎర్రబెల్లి పిఏ పై కాంగ్రెస్ శ్రేణులదాడి...
ఎన్నిక వాయిదా వేయడం దుర్మార్గం.
..మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు..

తొర్రూరు ఫిబ్రవరి 15 ప్రభాతవార్త

మున్సిపల్ చైర్మన్ ఎన్నికల తొర్రూరులో హై టెన్షన్ వాతావరణం నెలకొంది కాంగ్రెస్ బిఆర్ఎస్ శ్రేణుల మధ్య తీవ్ర వాగ్వాదం తో పాటు ఎర్రబెల్లి పీఏ పై కాంగ్రెస్ శ్రేణులు దాడి చేయడంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది సోమవారం తొర్రూరు మున్సిపల్ చైర్ పర్సన్ వైస్ చైర్మన్ ఎన్నిక సందర్భంగా బిఆర్ఎస్ నుంచి ఇద్దరు వార్డు కౌన్సిలర్లు పార్టీ మారుతారని ప్రచారం జరుగుతున్న క్రమంలో తొర్రూరు మున్సిపల్ ఆఫీస్ దగ్గర హైటేషన్ నెలకొంది దీంతో బిఆర్ఎస్ భారీ జన సమీకరణ చేసిన క్రమంలో పోలీసులు మోహరించారు అప్పటికే మున్సిపల్ కార్యాలయానికి చేరుకున్న ఇరు వర్గాల మధ్య వాగ్వాదం నెలకొంది ఇరువర్గాలు వ్యతిరేక నినాదాలు చేస్తూ పోలీసులను సైతం తో కార్యాలయంలోకి వెళ్లే ప్రయత్నం చేయడంతో పరిస్థితి అదుపుతప్పినట్లు అవుతుందని తెలుసుకున్న పోలీసులు ఇరువర్గాలను చదరగొట్టారు మున్సిపల్ కార్యాలయానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చేరుకున్న సందర్భంలో ఆయనను పోలీసులు లోపలికి వెళ్లకుండా అడ్డుకున్నారు సమీపంలోని ఓ భవనంలో ఎర్రబెల్లిని గృహ నిర్బంధం చేశారు. మా పార్టీ అభ్యర్థులకు విప్ గా నేను అవసరమైన పత్రాలను మా అభ్యర్థులకు జారి చేసేందుకు వెళ్ళగా పోలీసులు అడ్డుకోవడం అన్యాయమని అన్నారు అదేవిధంగా కాంగ్రెస్ నాయకురాలు ఝాన్సీ రెడ్డిని లోపలికి పంపించడం కాంగ్రెస్ అధికార దుర్వినియోగానికి నిదర్శనమని ఎర్రబెల్లి మండి పడ్డారు మున్సిపాలిటీలో





మొత్తం వార్డులు 16, ఇద్దరు ఎక్స్ అఫీషియో సభ్యులతో కలిసి 18 ఓట్లు టిఆర్ఎస్ కు 9 వార్డులు కాంగ్రెస్ కు ఏడువార్డులు ఉండగా ఎమ్మెల్యే ఎంపీ తో కలిపి రెండు ఎక్స్ అఫీషియో గా ఓటు నమోదు చేసుకోవడంతో ఇద్దరికీ అనుకూలంగా తొమ్మిది వచ్చాయి. ఈ సందర్భంగా మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ మెజార్టీ స్థానాలు మేమే గెలిచాం ఒట్లతో కాంగ్రెస్ ఏదో చేయాలని చూస్తుందని ఎంపీ కడియం కావ్య 2025 లో వరంగల్ లో ఎక్స్ అఫీషియో ఓటును నమోదు చేసుకున్నారని ఇప్పుడు తొర్రూరులో నమోదు నమో చేసుకున్నారని అన్నారు ఎంపీ కావ్య ఓటు పరిగణలోకి తీసుకుంటే కోర్టుకు వెళ్తామని మాజీ మంత్రి తెలిపారు. చివరకు అధికారులు ఎన్నికను వాయిదా వేస్తున్నట్లు తెలిపారు.....

**ఎన్నికను వాయిదా వేయడం దుర్మార్గం.**

..తొర్రూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్నిక వాయిదా వేయడం పై మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అగ్రహం వ్యక్తం చేస్తూ ఎన్నుకుని వాయిదా వేయడం దుర్మార్గ చర్య అని విమర్శించారు బిఆర్ఎస్ కు అనుకూలమైన మెజార్టీ ఉండి ఎన్నికను వాయిదా వేయడం దుర్మార్గమని అన్నారు ప్రజల తీర్పును గౌరవించకుండా ప్రభుత్వ అధికారులు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు కాంగ్రెస్ వైఖరి పై రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేపడతామని ఆయన హెచ్చరించారు ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు పార్టీ తరఫున పోరాటం చేస్తామని తెలిపారు

## తృటిలో తప్పిన పెను ప్రమాదం

### స్కూల్ వ్యాన్ లారీ ఢీకొన్న ఘటనలో పలువురు చిన్నారులకు గాయాలు

భీమదేవరపల్లి: ఫిబ్రవరి 16 (ప్రభాతవార్త)






హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద విద్యార్థులతో వెళుతున్న ఓ ప్రైవేట్ పాఠశాల బస్సును లారీ ఢీ కొట్టింది. ప్రమాదంలో బస్సులో ఉన్న ముగ్గురు విద్యార్థులకు స్వల్ప గాయాలు కాగా మిగతా విద్యార్థులు సురక్షి తంగా బయట పడ్డారు. అంబేద్కర్ చౌరస్తా వద్ద పాఠశాల బస్సు మలుపు తీసుకుంటుండగా ప్రమాదం జరిగింది. అకస్మాత్తుగా ప్రమాదం జరగడంతో బస్సులో ఉన్న విద్యార్థులు భయాందోళనకు గురై కన్నీరు మున్నీరుగా విలపించారు. ప్రమాదంలో బస్సు ముందు భాగం దెబ్బ తినగా, ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు లారీని పోలీస్ స్టేషన్ కు తరలించారు. పెను ప్రమాదం తప్పడంతో విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో సుమారు 60 మంది విద్యార్థులు ఉన్నట్లు సమాచారం. విషయం తెలుసుకొని ఘటన స్థలానికి చేరుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు పలువురు విద్యార్థులను ఇంటికి తీసుకెళ్లగా, మరొక బస్సులో మరి కొంతమంది విద్యార్థులను పాఠశాలకు తీసుకెళ్లారు. ప్రైవేట్ పాఠశాల బస్సుల్లో పరిమితిని మించి విద్యార్థులను తీసుకెళ్లడం, అధిక వేగంగా వెళ్లడం ప్రమాదాలకు కారణమవుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. ఈ ఘటనపై స్కూల్ బస్సు డ్రైవర్ కనబోయిన తిరుపతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ముల్కనూర్ ఎస్సై రాజు తెలిపారు.

## కంటికి రెప్పలా కాపాడుకునే బాధ్యత నాది

ఎమ్మెల్యే, నాయిని

కాజీపేట ఫిబ్రవరి16(ప్రభాత వార్త)

వరంగల్ పశ్చిమ నియోజకర్గంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు కార్యకర్తలు ప్రజాపాలనకి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాజీపేట కాంగ్రెస్ సీనియర్ నాయకులుగుంటి. కుమారస్వామి ఆధ్వర్యంలో పలువు బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు, పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని. రాజేందర్ రెడ్డి బాలసముద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకిఆహ్వానించారు, అనంతరం పార్టీలో చేరినవారిని ఉద్దేశించి ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ కండువా ఒంటి మీద ఉండడం ఒక గౌరవప్రదం అని ఆ గౌరవాన్ని అలాగే కాపాడాలని కోరారు, ప్రతి కాంగ్రెస్ కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకునే బాధ్యత తనదేనని అన్నారు, ప్రతి నిమిషం అందుబాటులో ఉంటానని ఎవరికి ఏ సమస్య ఉన్నా వెంటనే తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, అబూబకర్, రాష్ట్ర కాంగ్రెస్ యువజన నాయకులు, విష్ణు వర్ధన్ రెడ్డి తదితరులు ఉన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరినవారిలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, సర్వర్, షేక్ గులాం రసూల్, యూసుఫ్, రాజు, విఘ్నేశ్, రవి తో పాటుగా సుమారు 40 మంది నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## భక్తిశ్రద్ధలతో అగ్నిగుండాలు

కాజీపేట ఫిబ్రవరి16(ప్రభాత వార్త)



కులాలకు మతాలకు అతీతంగా మడికొండ మెట్టుగుట్ట దేవాలయం పైన ఇక్కడ అగ్నిగుండాల తొక్కడం చాలా ప్రసిద్ధి. భక్తులు ఉపవాసాలు పాటిస్తూ, శివనామస్మరణతో, అగ్నిగుండాలను దాటి, స్వామివారి కృప కోసం ప్రార్థిస్తారు. ప్రతి సంవత్సరం జరుగుతున్నటువంటి అగ్నిగుండాలు, కార్యక్రమంలో, పోలీస్ హెడ్ కానిస్టేబుల్ మడికొండ పోలీస్ స్టేషన్ జి. జయరాజు గత మూడు సంవత్సరాల నుండి విజయవంతంగా మహాశివరాత్రి సందర్భంగా మెట్టుగుట్టపై అగ్నిగుండాలని దాటారు. ఈ సంప్రదాయం శివునిపై భక్తులకు ఉన్న అచంచలమైన విశ్వాసాన్ని భక్తిని తెలియజేస్తుంది. అన్నారు.

## కేయూ హాస్టల్స్ నూతన సంచాలకులుగా డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ సుమలత

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :

కాకతీయ విశ్వవిద్యాలయ వసతి గృహాల పాలనలో కొత్త నియామకాలు కాకతీయ విశ్వవిద్యాలయం వసతి గృహాల పరిపాలన సౌలభ్యత కోసం విశ్వవిద్యాలయ మహిళా మరియు బాలుర వసతి గృహాలకు వేర్వేరు సంచాలకులను నియమించింది. విశ్వవిద్యాలయ వైస్‌చాన్సలర్ ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం ఒక సంవత్సర కాలానికి ఉత్తర్వులు జారీ చేశారు. మహిళా వసతి గృహాలకు ఇంజనీరింగ్ ఈ.ఈ.ఈ. విభాగ సహాయ ఆచార్యులు డా. సుమలతను నియమించారు. బాలుర వసతి గృహాలకు బయోటెక్నాలజీ విభాగ సహ ఆచార్యులు డా. పోడేటి శ్రీనివాస్‌ను నియమిస్తూ ఉత్తర్వులు సాయంత్రం అందజేశారు. డా.పి. శ్రీనివాస్ ప్రస్తుత సంచాలకులు ఆచార్య ఎల్.పి. రాజ్ కుమార్ నుంచి బాధ్యతలను స్వీకరిస్తారు. డాక్టర్ పోడేటి శ్రీనివాస్ ప్రస్తుతం పి.జి. అడిషనల్ కంట్రోలర్‌గా, బయో టెక్నాలజీ పాఠ్య ప్రణాళిక అధ్యక్షులుగా కూడా ఉన్నారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు వీరిని అభినందించారు.